స్వర్ణోత్సవ సంవత్సరం 1980

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

ఉదయం ** విజయవాడ బుధవారం 16—7—1980

ANDHRAPATRIKA Regd H/V No.49

సంపుటం 67, సంచిక : 106 పుటలు 6 వెల 35 పైసలు

FOUNDER DESODDHARAKA K NAGESWARA RAO

RAJA SNOW రాజా టాల్కమ్ పౌడరు

Good Living IS A SERIES OF PLEASANT INCIDENTS — BAPALALS BECOME IMPORTANT IN YOUR GOOD LIVING — BECAUSE OF THEIR CONTRIBUTION OF EXQUISITE SILVER ARTWARES
బాపాలాల్ & కం. నగలు చేయువారు రత్నల్ బజార్, మద్రాస్ 600003

ఆగాషాహికి శ్రీమతి గాంధి స్పష్టీకరణ

సిమ్లా ఒప్పందం ప్రాతిపదికపై కాశ్మీర్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారం

న్యూఢిల్లీ, జులై 15. కాశ్మీర్‌కు సంబంధించిన సమస్యలు శాంతియుతంగా ద్వైపాక్షికంగా భారత్— పాకిస్తాన్‌లు పరిష్కరించుకోగలవని సిమ్లా ఒప్పందంలో పేర్కొనబడిన విషయాన్ని భారత్ నేడు అత్యున్నత స్థాయిలో పాకిస్తాన్‌కు గుర్తు చేసింది.

భారత్‌లో మూడు రోజుల అధికార పర్యటన నిమిత్తం ఇక్కడకు వచ్చిన పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ ఆగాషాహి నేడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధితో 65 నిముషాల సేపు సమావేశం జరిపినప్పుడు, శ్రీమతి గాంధి శ్రీఆగాషాహికి భారత్ అభిప్రాయాలను తెలియజేశారు.

వివిధ అంతర్జాతీయ సమావేశాలలో గత ఏడాదిగా పాకిస్తాన్ కాశ్మీర్‌సమస్యను ప్రస్తావిస్తూ వచ్చిన విషయాన్ని శ్రీమతి గాంధి ఈ వ్యాఖ్యలు చేసినట్లు విదిత మవుతున్నది.

శ్రీమతి గాంధి ఆగాషాహిల మధ్య సమావేశం అత్యంత సుహృద్భావ పూర్వకంగా జరిగిందని, అయితే తాను ఆ సమావేశంలో పాల్గొనందున పాకిస్తానీ మంత్రి ఈ సమస్య ప్రస్తావించారా? అన్న విషయం తాను చెప్పలేనని విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు విలేఖరుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

శ్రీ షాహి పాకిస్తాన్ అధ్యక్షుడు జియా ఉల్ హక్ నుంచి తెచ్చిన లేఖను శ్రీమతి గాంధికి అందజేశారు.

శ్రీ షాహి శ్రీమతి గాంధితో జరిపిన చర్చల సందర్భంలోనూ, భారత విదేశాంగ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావుతో రెండు గంటల పేపు జరిపిన చర్చలలోను అఫ్ఘన్ సంక్షోభం ప్రస్తావనకు వచ్చింది.

శ్రీమతి గాంధి ఆఫ్ఘన్ సమస్య పై తన అభిప్రాయాన్ని తెలుపుతూ, ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ సేనల ఉనికిని విడి సమస్యగా చూడరాదని పాకిస్తాన్ విదేశాంగమంత్రికి చెప్పారు.

ఆ ప్రాంతంలో మొత్తం పరిణామాలను, హిందూ మహా సముద్రం, గల్ఫ్ ప్రాంతంలో వివిధ రాజ్యాల సైనిక బలాల పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను మదింపు చేయాలని ఆమె అన్నారు.

ఈ చర్చలలో ప్రధాన మంత్రికి, విదేశాంగమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, విదేశాంగ కార్యదర్శి శ్రీ ఆర్. డి. సాథే, న్యూఢిల్లీలో భారత రాయబారి శ్రీ నట్వర్‌సింగ్ తోడ్పడగా, ఆగాషాహికి పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి శ్రీ షాహజ్, ఇక్కడ పాకిస్తాన్ రాయబారి శ్రీ అబ్దుల్ సత్తార్ సహకరించారు.

పాకిస్తాన్‌తో సహా విదేశ వ్యవహారాలలో భారత్‌పు గురించి ముఖ్యంగా భారత రక్షణ విధానాన్ని గురించి సాగుతున్న వ్యతిరేక ప్రచారాన్ని శ్రీమతి గాంధి ఆగాషాహి దృష్టికి తెచ్చారు. అటువంటి ప్రచారం ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతినడానికి దోహదం కాబోదని ఆమె స్పష్టం చేశారు.



మంత్రివర్గ సమావేశాలకు హాజరు కారాదని అసమ్మతివర్గమంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 15 : ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఏర్పాటు చేసే మంత్రి వర్గ సమావేశాలకు హాజరు కారాదని ఆంధ్ర ప్రదేశ్‌లోని అసమ్మతివర్గానికి చెందిన మంత్రి బిళ్ళంయిం మన్నట్టు, వారికి సన్నిహిత వర్గాల ద్వారా తెలియవచ్చింది.

మొత్తం 27 మంది మంత్రులలో 15 మంది అసమ్మతివర్గానికి చెందినవారుగా చెప్పబడుతోంది. వారు గతరాత్రి హైదరాబాద్‌లో సమావేశం అయి నిర్ణయం తీసుకున్నారు.

అసమ్మతివర్గానికి చెందినముగ్గురు మంత్రులు శ్రీ నాదెండ్ల భాస్కరరావు, శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీ ఎ.మదనమోహన్‌డాక్టర్ చెన్నారెడ్డికి వ్యతిరేకంగా తమ వాదాన్ని కొనసాగించడానికి నేటి మధ్యాహ్నం రాజధానికి వచ్చారు.

శ్రీ భవనం వెంకట్రామ్ స్పష్టీకరణ

ముఖ్యమంత్రిపైతిరుగుబాటు హఠాత్తుగా వచ్చింది కాదు

[ఆంధ్రజ్యోతి ప్రతినిధి]

హైదరాబాద్, జులై 15 : ముఖ్యమంత్రిపై ఫిర్యాదులు హఠాత్తుగా చేసినవి కావు. వాటిమీద ఇంది ఆయన దృష్టికి అనేక సార్లు తీసుకువెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రిపై తిరుగుబాటు హఠాత్తు పరిణామంకాదు అని విద్యాశాఖమంత్రి శ్రీ భవనం వెంకటరామరెడ్డి మంగళవారం మధ్యాహ్నం యిక్కడ సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

రాష్ట్ర న్యాయకర్తవ్యం నూర్చుచేసే విషయంలో ప్రధానమంత్రి త్వరలో నిర్ణయం గైకొనగలరని ఆశాభావాన్ని శ్రీ వెంకటరామరెడ్డి వ్యక్తం చేశారు.

బాధపడుతూ పైకి చెప్పుకోలేనిమంత్రులు యిప్పటికీ చాలమంది ఉన్నారని ఆయన అన్నారు.

రాజకీయవ్యవహారాల సంఘం సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి ఆంధ్రప్రదేశ్ సమస్య ప్రస్తావనకి రాకుండా రావడానికి అనుసరించిన పద్ధతి ఈ సమస్యకు ఆమె యింకా ప్రాధాన్యత యిస్తున్నట్టు అవగాహన అవుతోందని ఆయన వివరించారు.

శ్రీ వెంకటరామిరెడ్డి బుధవారం ఇక్కడ నుండి బయలుదేరి ఢిల్లీ వెళుతున్నారు. అవసరమయితే ప్రధాన మంత్రిని కలవటానికి వచ్చినట్లు ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితిపై ప్రధాన మంత్రి తీసుకునే నిర్ణయానికి మేమంతా కట్టుబడి ఉండగలమని శ్రీ వెంకటరామరెడ్డి స్పష్టం చేశారు.

తాము మరికొందరు సహచరులు మంత్రి పదవులకు రాజీనామా యిచ్చిన రాజీనామా లేఖలు ప్రధానమంత్రి వద్ద వున్నాయని ఆయన తెలిపారు.

శాసన సభలో బలాబలాలు తేల్చుకోవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రిపై ఫిర్యాదులు ప్రధానికి సమర్పించామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ ఉద్యమం నిలిపివేసినట్లు శ్రీ / వెంక్ గామిరెడి వివరించారు.

ప్రధానితో వెంకటస్వామి సమావేశం

న్యూఢిల్లీ, జులై 15 : ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి నేటి ఉదయం ఇక్కడ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో సమావేశమై రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితి వివరించారు.

రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను శ్రీమతి గాంధి పూర్తిగా తెలుసుకొని వున్నారని శ్రీ వెంకటస్వామి చెప్పారు.

ఆంధ్ర సంక్షోభానికి త్వరలోనే పరిష్కారం కుదరగలదని తాను ఆశిస్తున్నానని శ్రీ వెంకటస్వామి అన్నారు.

ప్రధానికి కేశవరావు విజ్ఞప్తి

[ఆంధ్రజ్యోతి ప్రతినిధి]

హైదరాబాద్, జులై 15 : రాష్ట్ర కాంగ్రెసు [ఐ] పార్టీ బహుమాయకత్వం సాధ్యం కాకుండా దిగజారిపోతున్న రాజకీయ పరిస్థితి సత్వరం పరిష్కరించ వలసిందని శాసన మండలి చైర్మన్ అధ్యక్షుడు శ్రీ కె. కేశవరావు మంగళవారం ఉదయం ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ కేశవరావు పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సంతకాలు చేసినవారు శ్రీమతి ఇందిరాగాంధికి సన్నిహితులు అని జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. శ్రీ కేశవరావు మంగళవారం లంచక్కడి నుండి బయలుదేరి విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

ఢిల్లీలో ఆయన ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని రాష్ట్ర రాజకీయ పరిస్థితి గురించి చర్చిస్తారు.

ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెసు [ఐ]లో నెలకొన్న విభేదాలు పార్టీ ఆంతరంగిక సమస్య అని పరస్పర చర్చల ద్వారా వాటిని పరిష్కరించుకోవచ్చునని శ్రీ కేశవరావు అన్నారు.

ఒకప్పుడు ముఖ్యమంత్రి చెన్నారెడ్డికి వ్యతిరేకంగా పేరుపొందిన శ్రీ కేశవరావు ఇప్పుడు తాము ఎవరికీ వ్యతిరేకులము కాదని స్పష్టం చేశారు. పార్టీలో జరుగుతున్న అంతః కలహంలో తాము ఏ వర్గానికి చెందబోమని ఆయన అన్నారు.

కొంతమంది తామే భవిష్యత్తు ముఖ్యమంత్రులమని చేస్తున్న ప్రచారాన్ని శ్రీ కేశవరావు గారి ఛాంపియన్ అయితే మీరు కూడా పార్టీ నాయకత్వాన్ని కాంక్షిస్తున్నారా ? అని ప్రశ్నించగా ఎందుకు కోరకూడదని ఆయన ఎదురు ప్రశ్నించారు.

పార్టీలో విభేదాలవల్ల కటిన దోరణికి దిగకుండా పార్టీ ప్రయోజనాల దృష్ట్యా పరస్పర చర్చలద్వారా సమస్య పరిష్కరించుకోవాలని శ్రీ కేశవరావు రెండువర్గాలకు విజ్ఞప్తి చేశారు.

రెండు వర్గాలుగా ఉన్న పార్టీ అనేకవర్గాలు అయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చ

మిగతా 8 వ పేజీలో

శ్రీహరికోట నుంచి 17 న రాకెట్ ప్రయోగం

మద్రాసు, జులై 15: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రెండవప్రయోగాత్మక ఉపగ్రహవాహక రాకెట్ ఎస్, ఎల్. వి—3 జూలై 17 ఉదయం 6—9 గంటల మధ్య ప్రయోగించబడుతుందనిఅధికారయుతంగా ప్రకటించబడింది.

ముందు జరుపవలసిన పరిశీలనలు సంతృప్తికరంగా ఉన్నాయనీ ప్రస్తుత మదింపును అనుసరించి యీ ప్రయోగం జూలై 17 ఉదయం జరుపబడగలదనిభావించబడుతున్నదని పి. ఎ. బి. ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

ఎస్.ఎల్.వి—3 ప్రయోగింపటంముందు జరిగే పరిశీలనలు సంతృప్తికర ప్రగతిపై ఆధారపడి ఉంటుందని, ఆ ప్రకటనలో తెలియచేశారు.

వాతావరణాన్ని పరిశీలించే, శాస్త్రజ్ఞులు పరిస్థితి అనుకూలంగా వుందని సంతృప్తి చెందారని శ్రీహరికోట నుంచి పి. టి. ఐ. విలేఖరి తెలుపుతున్నారు.

పరిహాడు టన్నుల బరువుగల ఈ రాకెట్ త్రివేంద్రంలోని విక్రం సారాభాయ్ రోదసీ పరిశోధనా కేంద్రంలో తయారు చేయబడింది ఈ ప్రయోగం విజయవంతమయితే యిది ముప్పయిలయిదు కిలోల బరువుగల రోహిణి [ఆర్. ఎస్—1] ఎత్తగలిగేటన్ని భూ సమీప కక్ష్యలోనికి తీసుకుపోయింది.

ఎస్. ఎల్. వి. 3 రేపు ప్రయోగించడానికి వాతావరణ పరిస్థితులు మెచదలయినవి అనుకూలించకపోతే ప్రయోగం గురువారంనాడు జరుగుతుంది.

భారత రోదసీ పరిశోధనా సంస్థ [ఇస్రో] ఉపగ్రహ కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ యు.ఆర్. రావు తమ అమెరికా యాత్రను సగంలోముగించుకొని,ఎల్.ఎల్.వి.కి ప్రయోగ సమయంలో కేంద్రంలో ఉండడం కోసం నేటి ఉదయం ఇక్కడకు తిరిగి వచ్చారు.

నేటి సాయంత్రం ఆయన శ్రీహరికోట వెళుతున్నారు.

భారత్ తొలి దేశీయ ఉపగ్రహం ఇన్సాట్ ప్రగతిని సమీక్షించేందుకు ఆయన అమెరికా లోని పాటో ఆల్టోకు వెళ్ళారు. జులై 17వ ఆయన ఇక్కడకు తిరిగి రావలసి ఉంది.

అమెరికాలోని పోర్డ్ ఏరోస్పేస్ అండ్ కమ్యూనికేషన్స్ కార్పొరేషన్ భారత దేశం కోసం రెండు ఇన్సాట్ ఉపగ్రహాలను తయారు చేస్తున్నది. అమెరికాకు చెందిన వాసా సంస్థ వచ్చే సంవత్సరం ఆఖరులోగాని 1982 ఆరంభంలోగాని కెన్నెడీ రోదసీ పరిశోధనా కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాలను ప్రయోగిస్తుంది.

ఎస్. ఎల్. వి.—3 తొలి ప్రయోగాత్మక ప్రయోగం కిందటి సంవత్సరం ఆగస్టు నెలవ తేదీన జరిగింది. కాని అప్పట్లో రాకెట్ రెండవ అంచెలో లోపం వల్ల రాకెట్ నిర్ణీత మార్గాన పయనించలేదు. ఆ లోపాన్ని జాగ్రత్తగా అవగాహించిన అనంతరం తగు విధంగా సరిదిద్ది రెండవ రాకెట్ ప్రయోగం చేయబడుతున్నది.

బెంగుళూరు నుండి శ్రీహరికోటకు వెళ్ళా ఇక్కడికి వచ్చిన ఐ. ఎస్. ఆర్. ఒ. ప్రధాన పి. ఆర్. ఒ. శ్రీ వి. కె. నాయర్ శ్రీహరికోట వెళ్ళగానే నేటి మధ్యాహ్నం విలేఖర్లకువివరాలందించే ఏర్పాటు చేస్తామన్నారు. అయితే భద్రతా కారణాల వల్ల విలేఖర్లకు షార్‌లో ప్రవేశం ఉండదని ఆయన చెప్పారు.

ప్రత్యక్ష టి. వి. ప్రసారానికి ఏర్పాట్లు

అదలా వుండగా గుమ్మడి పూడి వద్ద ఏర్పాటు చేయబడిన బెలూన్ ద్వారా టి.వి. సంకేతాలను టి. వి. కేంద్రానికి అందజేసే ప్రయత్నంలో శాస్త్రవేత్తలు సఫలం

(మిగతా 2 వ పేజీలో)

ఆఫ్ఘన్ సమస్యకు శాంతియుత పరిష్కారం : భారత్, పాక్ విశ్వాసం

న్యూఢిల్లీ, జూలై 15 : ఆఫ్ఘన్ పరిణామాలు మొత్తం ప్రాంతం భద్రతకు ముప్పు కలిగించినట్లు భారత,పాకిస్తాన్‌లు నేడు అంగీకరిస్తూ, ఈ సమస్యకు సంప్రదింపుల ద్వారా శాంతియుత పరిష్కారం కనుగొనబడగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సమస్యతో సంబంధంకల అన్ని దేశాల అభిప్రాయాలు, శ్రేయస్సును పరిగణనలోకి తీసుకొని సమగ్ర ధ్యేయంతో పరిష్కారాన్ని రూపొందించాలని భారత్ అభిప్రాయపడింది. కాగా శాంతియుత పరిష్కార సాధనకు ఇస్లామిక్ మహాసభ ఏర్పాటుచేసిన త్రిసభ్యసంఘంతో సోవియట్ యూనియన్, అఫ్ఘన్ ప్రభుత్వాలు చర్చలు ప్రారంభించగలవన్న ఆశాభావాన్ని పాకిస్తాన్ వ్యక్తం చేసింది.

అఫ్ఘనిస్తాన్ భద్రత, ఉపఖండంలో తమ ఘోరుగుపడ ఉన్న అన్ని దేశాల భద్రతతో భారత్ జాతీయ శ్రేయస్సు, భద్రత ముడివడి ఉన్న వని పాకిస్తాన్‌కు భారత్ తెలియజేసింది.

విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ ఆగాషాహి గౌరవార్థం నేటిరాత్రి చేసిన విందులో అఫ్ఘనిస్తాన్‌లోపరిణామాలపట్ల భారత్ ఆందోళనను వ్యక్తం చేసింది.

ఈ ప్రాంతం దేశాల మధ్య పరస్పర సహకారం ద్వారా సుస్థిరత సాధనకు, విశ్వాసం పాదుకోడానికి చేసే కృషికి సాయుధ సంఘర్షణ అవరోధం కాగలదని,మన యింటనే అగ్గిరాజ్యాల ఘర్షణకు తలపడే ప్రమాదాన్ని తెస్తుందని భారత్ భయపడుతున్నదని శ్రీ నరసింహారావు అన్నారు.

సంద్యాల-ఎర్రగుంట్లమధ్య రు3.5లక్షలతో కొత్తరైలుమార్గం

న్యూఢిల్లీ, జూలై 15 : 3.5 లక్షల రూపాయల ఖర్చుతో ఆంధ్రప్రదేశ్‌లోని కోయిలకుంట్ల, సరిజనాల, జమ్మలమడుగు మీదుగా సంద్యాల, ఎర్రగుంట్ల మధ్య కొత్త రైలుమార్గం నిర్మాణాన్ని రైల్వేలు అనుబంధ పట్టాలతో చేపడుతున్నారు.

లోకసభలో సంద్యాల స్టేషనుకి ప్రతి నిర్మాణ సహాయాన్ని ఫ్లాట్‌ఫారం ప్రస్తుత బడ్జెట్‌లో చేర్చారు.

శాఖ సహాయ మంత్రి శ్రీ పి. వెంకటసుబ్బయ్యకు రైల్వేమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ వ్రాసినలేఖలో పై విషయంతెలియజేశారు.

25 లక్షల రూపాయల ఖర్చుతో ద్రోణాచలం నుంచి గుంటూరుకు బ్రాడ్‌గేజిమార్గం నిర్మాణానికి సంబంధించిన ప్రాథమికసర్వేను ప్రస్తుత బడ్జెట్‌లో చేర్చారు.

ద్రోణాచలం నుంచి తర్వాలంకు బ్రాడ్‌గేజి మార్గం విస్తరణ విషయంపై తర్వాత జరపనని కూడా దక్షిణ మధ్యరైల్వేసు ఆదేశించడం జరిగింది.

వెల్దుర్తిపద్ద రైల్ క్రాసింగును మళ్లీ తెరవాలని, స్థానిక అధికారులతో సంప్రదించి ఖచ్చితమైన క్రాసింగ్ స్థలం నిర్ణయించాలని దక్షిణమధ్యరైల్వేసుఆదేశించిందని తెలిపింది.

లోకసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్యుద్ధం : సభాపతి మందలింపు

న్యూఢిల్లీ, జులై 15 : లోకసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య పరస్పరగా వాగ్యుద్ధాలు సంభవించి దరిమిలా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ సి. ఎం. స్టీఫెన్ దినిని—సహకార్యకలాపాలకు అడ్డుగా వదాన్ని—మేము అనుమతించము అని ఎగ్రహోదేశంతో అన్నారు.

సభ్యులను అరెస్టు చేయడం, స్థానిక అధికారులు ఆ అరెస్టులకు సంబంధించి తీసుకున్న సమాచారం సభాపతికి అందజేయకపోవడం వగా అంతగా ముఖ్యంకాని విషయాలను ప్రస్తావించడంలో సభలో 20 నిముషాలసేపు తీవ్రమైన వాగ్యుద్ధం జరిగింది.

ఈ గొడవజరిగి ఎంత దబ్బు దీరిపోయి [పెట్రోలెంటుసేద] ఖర్చు అవుతోంది. ఏ రాష్ట్రం చెందిన ఖని [గోదవలు] ఎక్కువ అన్నాయి అని శ్రీ ఎ. శ్రీ ఎంగారు ఎద్దుకు ఆయనకు అన్నారు.

సభ్యులు చేసిన ప్రయోగాలు సరిగించేటట్లు జరపాలని శ్రీ అన్నారు.

సభాపతి కార్యక్రమానికి అడ్డు వస్తున్నందుకు సభలో మేము ఎద్దులవారిని సభా పతి మందలిస్తూ వాగ్యుద్ధాలు జరుగుతుంటే సభను నిర్వహించడం ఎలా ? అని ఆయన ప్రశ్నించారు. ఏమీ పనిచేయడం ఇష్టం లేకపోతే అది వేరే విషయం కాని ఏమీ పక్కదరు ఎంచుకు పంపబడ్డారో గ్రహించారు. సభ్యులు ఒకరి గౌరవించుకోవాలి. అప్పుడే పని జరుగుతుంది అని కూడా సభాపతి అన్నారు.

జనకు సంబంధించిన ప్రతిపాదన సక్రమ పద్ధతులను చూచుకో పలిసినట్లు చూచుకునేవాడనని సభాపతి అన్నారు. "నా పోస్ట్ ఘన్నం దేవు చేసుకుని వస్తాను. దేవు ఏదీ నిబంధనలకు విరుద్ధంగా చేయరు. అలాగే పట్టుటకే సభా కార్యక్రమానికి అంతరాయం కలుగకూడదు అన్నది. సభలో ఇలా సన్నివేశాలే చేసు ఎక్కడాటనెబుతున్నారు" అని ఆయన వివరించారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మూలాన్ దటంలో ఎంతో కర్చిస్తేనే ప్రపంచ సహకారం. కాగా శ్రీ బోర్యుమ్‌బాబు [పి. పి. ఇ. ఎం.] ఒకప్పుడు సందేహం లేదుండుగానే ప్రజా శ్రేయస్సు మళ్లీ గెలుపు ప్రేరణలవిస్తాయి.

అప్పుడు శ్రీ స్టీఫెన్ దేవి నిలబడి దీనిని మేము అనుమతించము వీటిని జరుగుతున్నది ? వీరు తీర్పు ఇచ్చారు.

సభనడవడం వీరికు ఇష్టం లేదా? అని సభపతినభ్యులనుద్దేశించి అన్నారు.

శ్రీ స్టీఫెన్ దినిని సభా కార్యక్రమానికి అడ్డు లగండాన్ని—మేము కొనసాగనివ్వం.

చెప్పుకుంటి కాంగ్రెసు [ఐ] యువ సభ్యులు శ్రీ స్టీఫెన్‌కు మద్దతుగా లేచి నిలబడి కేకలువేస్తూ, శ్రీ దాసును కూర్చోవలసి సంజ్ఞలు చేశారు.

శ్రీ దాసును సభాపతి పేర్కొనాలని శ్రీ ఎ. అర్కుమ్ [కాంగ్రెసు—ఐ] కోరారు.

కర్యోల్తాల ఎంపిలు అసంతృప్తి శ్రీ దాసు, శ్రీ పెంబరపు బ్రాగే [మేఘాలయ] శ్రీ రవీంద్ర సింగ్ సాన్యాల్ [రాజస్థాన్] సభా సమయాలు సభ్యులు పెట్టు ఎక్కువ అని ప్రశ్నించారు. లోకసభ సభ్యులు శ్రీ రషీద్ మసూద్ అరెస్టులు ఎంపిలు సమస్యలు సహకారాన్ని సీరియస్ అన్నారు. సమస్యలు పరిష్కరించుటకు ఇతర సభ్యులు అన్నారు. గూర్చి కూడా సమావేశం ఎంపిలు పాల్గొన్నారు.

బొంబాయివద మళ్లీ

ప్రయాణీకులనుదోచి గొలుసులాగి సాయుధుల పరారీ

బొంబాయి, జులై 15: నేటి ఉదయం దాదర్ స్టేషన్ తిరార్లలోని కుర్లా—సిడోన్ స్టేషన్‌ల మధ్య సాయుధ దుండగులు ఎర్పాటుచేసిన — బొంబాయి జయంతి జనతా ఎక్స్‌ప్రెస్ బండిలో ప్రయాణీకులను కత్తి చూపి బెదరించి వారివద్ద నగలు దోచుకుని గొలుసు లాగి పారిపోయినట్లు మధ్య రైల్వే ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది. ఇట్టుంటి సంఘటన బొంబాయి ప్రాంతంలో ఒకగంటం పదాడు నెలల కాలంలో ఎంతో పగాడవ సారి.

రైలు గార్డు యూ సంఘటన గురించి దాదర్ స్టేషను అధికారులకు రిపోర్టు చేశారు గాని ప్రయాణీకులు ఎవరూ ఫిర్యాదు చేయలేదని మధ్య రైల్వే పత్రికా ప్రకటనలో ఎత్తిచూపింది.

ఉదయం 5 గంటలప్పుడు తర్వాతి కొంచం సేపటికి స్ట్రీల పెట్టెలో ఆలారం గొలుసు లాగి, బండి ఆపి వేయబడినట్లు పై ప్రకటనలో వివరించారు. సెంట్రల్ నుంచి ప్రయాణీకులను దోచుకోవటంలో నున్న కేకలు వినిపించాయని గార్డు రెండు జేశారు. దోపిడీదొంగలు పారిపోవటానికి ఉపయోగించి కొంచెం ప్రయాణీకులు కేకలు పెట్టారు.

షోలాపూరు నుంచి బొంబాయికి రైలు బండికి రక్షణగా లుగుతున్న సాయుధ రైల్వే పోలీసు బృందం ఒకదాన్ని సస్పెండ్‌లో పుంచినట్లు ఆ ప్రకటన తెలిపింది.

ఇంతవరకు అచూకీ లభించని యీ దొంగల పట్ల కర్తవ్యాలు కూడా పన్నుచేసి అందరికి సమానం రైల్వే పోలీసు వర్గాల వారు చెప్పారు.

బొంబాయి నుండి తరలింపు

"అస్సాం ఆందోళన విస్తరణకు అనుమతించము" : జైల్‌సింగ్

న్యూఢిల్లీ, జులై 15 : అస్సాంలో విదేశీయులకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళన దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా అరికట్టడానికి అవసరమైతే అంతర్రాష్ట్ర సరిహద్దులు మూసివేస్తామని కేంద్ర హోం మంత్రి శ్రీ జైల్‌సింగ్ లోక్ సభలో ప్రకటించారు.

రక్షణతో రేకులు విదేశీయుల సమస్యను సంప్రతింపుల ద్వారా పరిష్కరించ కూడదని ప్రభుత్వం యిప్పటికీ నిస్సందేహంగా ఉన్నప్పటికీ ఆందోళనకారులకు దేశ ప్రయోజనాల దృష్ట్యా ఎక్కువ అవకాశం యివ్వరాదన్న ఉద్దేశ్యంతో వారి అభిప్రాయంలో ఏకీభవిస్తున్నట్లు శ్రీ జైల్‌సింగ్ చెప్పారు.

పి రెటింగ్

గౌహతి, జులై 15 : అస్సాంలో రిపోలింగ్ నేడు కూడా పికెటింగ్ కొనసాగడంతో ప్రజల్లో పరిపాలన ఎప్పుడు స్థంభించిపోయే ఉంది.

విజయవాడ నుంచి టి. వి. రిలే

వరంగల్, తిరుపతి, రాజమండ్రి పట్టణాల్లో రేడియో స్టేషన్లు

హైదరాబాద్, జులై 15: అరవ ప్రణాళికా కాలంలో వరంగల్, తిరుపతి, రాజమండ్రిలో మూడు కొత్త రేడియో స్టేషన్లు నెలకొల్పడానికి సంకల్పించినట్లు కేంద్ర రేడియో,సమాచార శాఖ సహాయ మంత్రి శ్రీమతి రామదులారి సిన్హా పిటిఐ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశారు. ఇది గాక ఆదిలాబాద్‌లో స్థానికంగా పనిచేయగలిగే స్వైల్ రేడియో స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేస్తారని ఆమె వివరించారు.

కడపలో 100కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్ ఏర్పాటు

కడపలో రు. 40.6 లక్షల ఖర్చుతో శాశ్వత స్టుడియోను ఏర్పాటు చేసి అక్కడి ట్రాన్స్‌మిటర్ శక్తిని 20 కిలోవాట్ల నుంచి 100 కిలోవాట్లకు పెంచుతున్నారని, అక్కడ స్టుడియో నిర్మాణానికి తగిన స్థలం ఎంపిక చేయడం జరిగిందని ఆమె చెప్పారు.

హైదరాబాద్ టి. వి. కార్యక్రమాల రిలే ట్రాన్స్‌మిటర్‌ను నిజామాబాద్‌లో అరవ ప్రణాళిక కాలంలో నెలకొల్పే ప్రతిపాదన కూడా ఆమోదించబడిందని ఆమె చెప్పారు.

ఇందుకు కొండాపూర్ వద్ద ఎత్తయిన ఒక స్థానాన్ని ఎంపిక చేశారన్నారు. అందుకు కావలసిన సాంకేతిక సాధనాలను సమకూర్చడం కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి వాగ్దానం చేసినట్లు శ్రీ జనసంగ తెలిపారు.

సమకూర్చాలని తమ శాఖ కోరిందన్నారు.

అక్కడ 150 మీటర్ల ఎత్తుగల టవర్‌తో 10 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్ ఏర్పాటు చేస్తారు. 110 కిలోమీటర్ల దూరం వరకు ఈ ట్రాన్స్‌మిటర్‌లో టి.వి. కార్యక్రమాలు రిలే చేయవచ్చు. ఇదివుండగా 36 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్న 60.53లక్షల జనాభా టి. వి. కార్యక్రమాలను తిలకించవచ్చు. 2956 గ్రామాలకు ఈ కార్యక్రమాలు ప్రసారం అవుతాయి.

ఏప్రిల్ నెలలో 1982—83 నాటికి శాశ్వత స్టూడియో నిర్మాణం పూర్తి కాగలదన్నారు.

హైదరాబాద్ నుండి ప్రసారమవుతున్న టి. వి. ఆకాశవాణి కార్యక్రమాలు నాణ్యత గలిగిన ఎన్నో విమర్శలు వస్తున్నాయని, వాటి నాణ్యత పెంచేందుకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

టి. వి. లో ఉన్న లోపాలకు సంబంధించి కాలక్షేపపు పరుకూర్చే కార్యక్రమాలను తగ్గించడం, ఇతరుల కార్యక్రమాలను ప్రసారం చేసే విధానం కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

"అస్సాం ఆందోళన విస్తరణకు అనుమతించము" : జైల్‌సింగ్

స్యాధినస్ ఇంజనీర్ (నార్త్) కార్యాలయం, సికింద్రాబాద్

నోటీసు

1979 ఆగస్టు 17 నుండి ఈరోజు వరకు వివిధాన్న ఎన్నికల/సందర్భములందు సంతరి తెలుండా ద్వారాటు నేరు పొందిన వుప్పుడున ఎం.ఇ.సి. 142953 (ఎ.ఎ.) డ్రైవర్, డ్రైవర్, ఇ.ఎస్.ఎస్ బి.ఆ. (ఎస్) సికింద్రాబాద్‌పై పి.సి.ఎస్. (సి.సి.&ఎ.) రూల్స్ 1965 ప్రకారం 14 క్రింద జ. ఖ (ఎస్) సికింద్రాబాదు మెమోరాండం నెం.17/160/ఇ.ఎ.సి. తేది: 14.6.1980 ద్వారా మెమోరాండం జారీ చేయబడినప్పటికి. పై పెర్కొన్న మెమోరాండం జ.ఖ.(ఎ) సికింద్రాబాదుకు అతని శాశ్వత నివాసము స్థానిక చిరునామాలకు పంపినప్పటికి అతనికి లేఖ పోస్టల్ అధికారులచే వాపసు చేయబడినది.

కనుక పై పెర్కొన్న వేరం మూలంగా తమను సక్రమముండి ఎందుకు తొలగించకూడదో కారణాలను వివరించ శ్రీ జె. పార్థి, డ్రైవర్ ఇ.ఎస్. ఈ ప్రకటన తేది లగాయతు ఒకవారంలోగా తెలుపవలెను. లేని ఎడల ఎట్టి నోటీసులేకుండ శ్రీ జె. పార్థి డ్రైవర్, ఇ.ఎస్. ఎ సర్వీసు నుండి తొలగించడానికి జి.ఎస్.(ఎస్) సికింద్రాబాదు నిర్ణయం తీసుకుని అమలు జరుపుతారు.

davp 683 (633)/80

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎండోమెంట్స్ డిపార్టుమెంట్

తిలక్‌రోడ్, హైద్రాబాద్ 500001

ఆగస్టు పరీక్షలు తి. 19.9.1980నుండి 20.9.1980 వరకు ఈ దిగువ కేంద్రములలో కంట్రోలర్ ఆఫ్ అర్చక విద్యామిషన్స్, ఎండోమెంట్స్ డిపార్టుమెంట్, తిలక్‌రోడ్, హైదరాబాదుకు రిజిస్టర్డ్‌పోస్టులో సంపబడును. దరఖాస్తు ఫారములు మరియు ప్రస్పెక్టస్‌కు రు. 1 చెల్లించి 25.7.80 నుండి 10.8.1980 వరకు పంపబడ్డును. అర్చక ప్రవేశ పరీక్షలకై విద్యేశించివున్న పాఠ్యపుస్తకములు రు. 5—ను కంట్రోలర్ ఆఫ్ అర్చక విద్యామిషన్స్, ఎండోమెంట్స్ డిపార్టుమెంట్, తిలక్‌రోడ్డు, హైదరాబాద్ పేర్ల జనరల్ పోస్టాఫీసు, హైదరాబాదువారు చెల్లించి బుక్ చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు రూపంలో చెల్లించవలెను. తిరస్కరించబడిన దరఖాస్తులు ఈ కార్యాలయంలో వేటుకకు అర్హం లేదు. 10.8.1980. నిర్ణీత ఫారంలోనే దరఖాస్తులు మరియు అసంపూర్తిగానున్న దరఖాస్తులు పరిశీలింపబడవు. మొత్తం పరీక్షకు హాజరయినవారు ఎన్నారయే దరఖాస్తు పంపవలెను.

(సం)

కంట్రోలర్ ఆఫ్ అర్చక విద్యామిషన్స్,

ఎండోమెంట్స్ డిపార్టుమెంట్.

IPR No. 1095/C2/Advt/80

భారత ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ పోస్టు,

సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

టెండరు నోటీసు

No. CED/CNE/23/80—81

తేది : 24—6—80

ఈ క్రింది పనిని చేయుటకై పి.పి. డబ్ల్యు.డి. ఎం.ఇ.ఎస్. కైటేగ్రీ పరిధిలో రిజిస్టర్ చేయబడ్డ IV పరిధిలో పై తరగతిలో రిజిస్టరైవున్న కాంట్రాక్టర్లనుండి సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. వివరాలు:— సబ్ డివిజన్— ఎన్. పాడేరు. ఎల్. సిద్ధాల హౌసింగ్ కాలనీలో 50 నెంబర్ల టైప్ బి క్వార్టర్లకు లోపల పైపు విద్యుద్దీకరణ చేయుట. అంచనావిలువ రూ. 70,900. పనిపూర్తి గడువు: మూడు నెలలు. పరతులు మరియు టెండరు డాక్యుమెంట్లకు అయిన ఖర్చు రు. 22 నిలువలు 4½% అమ్మకంచేస్తున్న వెల్లించి, అసిస్ట్ తరగతికి చెందిన కాంట్రాక్టర్లని తెల్పు నిదర్శన పత్రములు, దాఖలపరచు కన్‌స్ట్రక్షన్ లైసెన్స్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ పోస్టు, శ్రీహరికోటనుండి తి. 15.7.80 నుండి 30.7.80 వరకు పని దినములందు పై గం. 10 గం.నుండి సా. 4 గం. వరకు పంపబడును. టెండరు డాక్యుమెంట్లు పోస్టల్ ద్వారా పొందగోరు వివరాలతో పంపు లఖ్యర్డ్ లతోపాటు 4 కౌంటర్పులఫోర్, సి.ఇ.డి./శ్రీహరికోట పేర్ల మనియార్డరుగాని లేదా డిపాండ్ డ్రాఫ్టుగాని పొందిజతపర్చి పంపవలెను. హోల్డర్ లేదా టెండరు డాక్యుమెంట్ చేరక లేదా టెండరు డాక్యుమెంట్ లేదని అభ్యంతరం లేదని ఈ డిపార్టుమెంటు కెట్టి బాధ్యతలేదు. టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ డిపార్టుమెంట్ ఆఫ్ పోస్టు, శ్రీహరికోట తి. 2.8.80 న. 3 గం. వరకు రిసీవ్ చేసి అదే రోజు సా. 3 గం. పిదప హాజరు కాగల టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరవబడును. ధరావతు పొమ్ము క్రింద రు. 1,770 ను టెండరు డాక్యుమెంట్లలో తెలిపియున్న రీతిలో పొంది టెండరుతో జత పర్చి పంపవలెను. లేనిచో టెండర్లు పరిగణింపబడగలవు.

davp 643 (80)/80

పోలీసుల చేతిలో ఇద్దరు విఖ్యాత బందిపోటు వధ

ఔరంగాబాద్, జూలై 15 : జగత్‌రాజ్, బిందులా అనే పెద్ద బందిపోటు దొంగలు గత గురువారం రాత్రి కాల్చిచంపివేయబడినట్లు ఇవటికి అధికారంగా అందిన అధికార వార్తలనుబట్టి తెలియవచ్చింది. పోలీసులకా ఉర్దూబాలో వారు మరణించినట్లు తెలుపబడింది. వారిద్దరి బందింపునకు బహుమతులు ప్రకటింపబడి ఉన్నాయి. దేవోహ్ జిల్లాలోని పొదారా గ్రామంలో వద్ద ఈ సంఘటన జరిగినట్లు తెలుపబడింది.

దోపిడి చేసేందుకుగాను దుగ్గురు బందిపోట్లు పొదారా గ్రామంవద్ద పొంచి ఉన్నారని, ఆ సమాచారం అందగానే, పోలీసులు అటికివెళ్లారని, బందిపోట్లు కాల్పులారంభించారని, పోలీసుల సాగించిన ఎదురు కాల్పులలో పై ఇద్దరూ అక్కడికక్కడే మరణించారని మూడవ వ్యక్తి బైవియభధర్ పారిపోయినాడని తెలుపబడింది.

మరణించిన బందిపోట్లనుండి ఒక 12 బోర్ రైఫిలు కొన్ని తూటాలు లభించాయి.

ఈ సంఘటనపై జిల్లా మేజిస్ట్రేటు కుమారి అజయ్ రహమాన్ దర్యాప్తు నాదేశించారు.

కుర్రదోషుల నగ్నవ్యూహం!

పోలీసుల బారినపడకుండా తప్పించుకోవడానికి, పోలీసులు పట్టుకున్నప్పుడు తప్పించుకోవడానికి పెద్ద దొంగలు, కుర్ర దొంగలు రకరకాల వేషాలు వేస్తూ ఉంటారు. కాగా ఉత్తర ఇజ్రేల్‌లోని ఫ్రాంపూరాలో యిద్దరు కుర్ర నేరస్థులు పోలీసుల ఎదుట నుంచి విడాదిల కావడానికి తమ "వేషాలు తీసేశారు!"

స్త్రీ పోలీసు ఆఫీసర్లు ఆ యిద్దరు కుర్ర నేరస్థుల్ని లాకప్ చేశారు. తప్పించుకోవడం ఎలాగా లని ఆలోచించిన ఆ కుర్రాళ్లకి మెరుపులాగా ఒక ఆలోచన తట్టింది. అమాంతం గుడ్డలూడదీసేసుకుని దిగంబరులయిపోయారు.

ఆడ పోలీసుంజి సిగ్గుతో చచ్చి చావాలుంది. దిన మొంలో ఉన్న యిద్దరు మొగాళ్ల చేతులకి, తమ చేతులకి సంకెళ్ల బందింపో మీ పోలీసు స్టేషన్‌కు పోయేట్లు?

ఈ తమాషా చూడడానికి గుమి కూడిన జనం గోలగా గేలి చేస్తూంటే సహజంగా ఆడ పోలీసులిద్దరూ లోపల తొందరగా ఆ కుర్ర నేరస్థులకి బట్టలు రొడిగి వాన్ ఎక్కించి పోలీసు స్టేషన్‌కి తీసుకుపోయారు.

పోలీస్ స్టేషన్‌లో కూడా ఆ కుర్రాళ్ళు మళ్ళ వ్యూహం తిరిగి ఎప్పుబోయారు. ఈసారి మొగ పోలీసు అధికారులు "బలవంతంగా" వాళ్లకి గుడ్డలు తొడిగారు.

ప్రయాణికులనిపట్ట నుండి కిలో గసగసాలు బంగారం స్వాధీనం

నిజాంపట్నం, జూలై 15 : వార్తలు రైల్వేస్టేషన్‌లో ఒక ప్రయాణికునిపట్టనుండి ఒక కిలోగ్రాము పైచిలుకు మేలిమి బంగారాన్ని సెంట్రల్ ఎక్సైజు అధికారులు దేరు పట్టుకున్నారు.

ఈ బంగారం విలువ 155000 రూపాయలు ఉంటుందని అంచనా వేయబడింది.

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో బొంబాయికి వెళుతున్న ఈ ప్రయాణికుడిని పర్చంథంలోకి తీసుకున్నారు.

ఢిల్లీలో పెద్దఎత్తున రక్తదానం

న్యూఢిల్లీ, జూలై 15 : రాజధానిలో రక్త దానం కార్యక్రమం నేడు పెద్ద ఎత్తున ప్రారంభమయింది. ఢిల్లీ పోలీసుశాఖకు చెందిన 200 మంది అధికారులు, సిబ్బంది తదితర 250 పి. ఏ. ఆర్మీ దానంగా యిచ్చారు. ఢిల్లీలోని వివిధ శాఖల సిబ్బంది మొత్తం 20 వేల మంది ఈ ఏడాది రక్త దానం చేస్తారు. 1979లో 400 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ జగిమోహన్ కొత్త పోలీసు లైనులో ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. ఢిల్లీ పోలీసు కమిషనర్ శ్రీ పి. ఎస్. భిండర్ మొదటగా రక్త దానం చేశారు.

తాడేపల్లిగూడెంలో నాటికల పోటీలు

తాడేపల్లిగూడెం, జూలై 15 : స్థానిక కళాస్రవంతి సాంస్కృతిక సంస్థ వారు గుంటూరు, కృష్ణా ఉభయ గోదావరి జిల్లాలస్థాయినాటికల పోటీలను సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 2 వరకు నిర్వహిస్తున్నారు.

దరఖాస్తు పత్రాలు పంపుకోడానికి ఆగస్టు 15 చివరి తేదీ అని, ఇతర వివరాలకు అడపాల వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం అనే చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చునని కళాస్రవంతి అధ్యక్షులు శ్రీ కానూ గోవిందరావు తెలియజేశారు.

ఢిల్లీ రాగానే ఆగాఖాహి ప్రకటన

ఉపఖండంలో తాజా పరిణామాలపై భారత్‌తో ఉపయుక్తమైన చర్చలు

న్యూఢిల్లీ, జూలై 15 : ఉపఖండంలో ఎదిగిన కీలక పరిణామాల విస్తృతమయిన రోతిపాతులపై ఉపయుక్తమయిన, నిర్మాణాత్మకమయిన సంప్రదింపులు జరపడానికి తమ భారత్ యాత్రలోద్దేశించబడినవి అన్నారు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ అగాఖాహి మూడు రోజులపాటు భారత్ సందర్శనకు ఇక్కడికి వచ్చి రెండు యిక్కడుపు రాగానే పేర్కొన్నారు.

ఢిల్లీ చేరగానే చేసే ప్రకటనను ఆయన ప్రారంభించారు. ఢిల్లీ విమానాశ్రయంలో ఆయన ఆ ప్రకటన చదువుతూ, భారత్, పాకిస్తాన్ సంబంధాలను మామూలు స్థితికి తెచ్చే కృషిలో సాధించబడిన ప్రగతిని గురించి కూడా విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతో సంభాషణల్లో సమీక్షించడం జరుగుతోందని అన్నారు.

శ్రీ షాహి నాయకత్వాన వచ్చిన ప్రతినిధి వర్గంలో ఆయనకు సభ్యులున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, విదేశాంగ కార్యదర్శి శ్రీ ఆర్. డి. సాఠే, వీసియస్ అధికారులు, సెక్యూ మస్లిం దేశాల రాయబారులు ఆయనకు స్వాగతం పూర్వకంగా స్వాగతమిచ్చారు. ఇస్లామిక్ మహా సభకు ఆయన అధ్యక్షుడు.

శ్రీ సంజయ్ గాంధి మరణాన్ని గురించి ఆయన తమ ప్రసంగంలో ప్రస్తావించారు. ఇందిరా శ్రీమతి ఇందిరాగాంధి మనకు ప్రియతమ్ముడు, ప్రతిభావంతుడు అయిన కుమారుని కోల్పోయి దుఃఖంలోనున్నప్పుడూ తాను భారత్‌కు రావడం తమ విచారం కలిగిస్తున్నదని శ్రీ షాహి అన్నారు.

జరిగిన విషాద సంఘటన అధ్యక్షుడు జియాకు ఎంతో మనస్తాపం కలిగించిందని, శ్రీ సంజయ్‌గాంధి ఆయన మరణం వారి పాకిస్తాన్ లందరూ దిగ్భ్రాంతి కలిగించిందని ఆయన చెప్పారు. శ్రీమతి గాంధికి, శ్రీమతి మేనకాగాంధి, యువర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఆయన మరొకసారి ప్రకటించారు.

ద్వైపాక్షిక సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ, శాంతియుత సహజీవన సూత్రానికి గట్టిగా కట్టుబడిన దృక్పథాన్ని అనుసరిస్తే "ఉభయ దేశాలు అనక్కిగల అంశాలపై ఉభయుల అభిప్రాయాలపట్ల పరస్పర విశ్వాసం ఎదగానూ పెంపొందించుకోనే దిసగా యిటీవల ఏర్పడిన దోరణిని పెంపొందించుకోవడం సాధ్యమవుతుందని శ్రీ షాహి అన్నారు.

నిదానికి దీని వల్ల సిమ్లా ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం శాశ్వత శాంతి లక్ష్యాన్ని సాధించడానికి అవకాశముతంగా ఉన్న విభేధాలను పరిష్కరించడానికి ముందుకు సాగడం సాధ్యమవుతుందని ఆయన చెప్పారు.

విలేకరులు అడిగిన ప్రశ్నలకు జవాబివ్వడానికి ఆయన నిరాకరించారు.

శ్రీ సోటోతోను, ప్రధాని ప్రత్యేక దూత శ్రీ స్వరన్‌సింగ్‌ను వారు పాకిస్తాన్ వచ్చినపుడు జరిపిన చర్చలను శ్రీ షాహి ప్రస్తావిస్తూ, వారిని పాకిస్తాన్ సందర్శనలో శ్రీమతి గాంధి సదుద్దేశ్యాన్ని పాకిస్తాన్ అవగాహన చేసుకున్నదని అన్నారు.

శ్రీ షాహి, శ్రీ పి. వి. నరసింహారావు తొలిదిన అధికారిక చర్చలు నేటి సాయంత్రం జరుగుతాయి. ఆ తర్వాత శ్రీ షాహి ప్రధానిని కలుసుకుంటారు.

విజయవాడఅమరావతి మధ్య కృష్ణ కట్టపై పక్కా రోడ్డు

[అంధ్రజ్యోతి ప్రతినిధి]

విజయవాడ, జూలై 15 : విజయవాడ నుంచి అమరావతి వరకున్నై కుంటపురంమీదుగా కృష్ణకట్టపై 31 కి.మీ.ల పొడవున పక్కా రహదారి నిర్మాణాన్ని చేపట్టామని, దానికి దాదాపు రు 12 లక్షలు వ్యయం కాగలదని రోడ్లు భవనాలశాఖ మంత్రి శ్రీ కె.రోశయ్య వెల్లడించారు.

మద్రాసులోని జపాన్ కాన్సులే జనరల్ శ్రీ ఐజాకి నేడు అమరావతి బౌద్ధక్షేత్రాన్ని సందర్శించిన సందర్భంగా ఆయనకు ఒక్కడి వివిధ ప్రాముఖ్యాంశాల విశేషాలను వివరించిన అనంతరం శ్రీ రోశయ్య విలేకరులతో మాట్లాడుతూ, అమరావతి దేవాలయ జీర్ణోద్ధరణకు 30 లక్షలు వ్యయం కాగలదని, ఎదాన దేవాలయం మాత్రం పుష్కరాలనాటికి పూర్తి కాగలదని చెప్పడంచారు. స్వాసనుట్ట నిర్మాణం అమరావతి, సీతానగరంలో లైటింగ్ పథకాలు, అమరావతిలో రక్షిత మంచి నీటి సరఫరా అభివృద్ధి పథకం పుష్కరాల నాటికి పూర్తి అవుతాయని ఆయన చెప్పారు.

యాత్రికుల కోసం నాలుగు కాటేజీలు ఒక పెద్దసత్రం, పూలతోట మున్నగు వాటి, నిర్మాణం మరికొన్నాళ్ల పడుతుందని, వీటి కోసం పోలీసుటి పోవసుందరం భవిటాన్ వారు మూడుసిరాల స్థలాన్ని విరాళంగా ఇచ్చారని ఆయన తెలిపారు.

ఇంతవరకు రు 2 లక్షలు ప్రజలు మంచి విరాళాలు అందాయని, ప్రభుత్వం మరో రు. 4 లక్షలు గ్రాంట్‌గా ఇవ్వగలదని, విరాళాల సేకరణకు బృహత్ కార్యక్రమం త్వరలో చేపట్టగలమని జీర్ణోద్ధర కమిటీ అధ్యక్షుడుగా ఉన్న శ్రీ రోశయ్య వివరించారు.

బౌద్ధ క్షేత్రంగా అమరావతిని అభివృద్ధి పరచేందుకు గల అవకాశాలను అందుకు అయ్యే వ్యయాన్ని అంచనా వేయాల్సిందిగా మ్యూజియంల కమిషనర్ డా. సీతాపతిని కోరామని మంత్రి చెప్పారు. అంచనాలు తయారీలోగా సీలక్, జపాన్ వంటి సంపన్న దేశాల ప్రాముఖ్యంకలిగిన దేశాల సహాయం కోసం కూడా ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన వెల్లడించారు.

రాష్ట్రంలో అర్చకులపట్ల నిర్లక్ష్యవైఖరిపై విమర్శ

గుంటూరు, జూలై 15 : రాష్ట్ర గవర్నర్ కమిటీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. ఆచార్య మన రాష్ట్ర లో విరకాలంగా అర్చకుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు ఈ క్రింది ప్రకటన చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని లక్షలమంది దేవాలయార్చకుల నిర్లక్ష్యమే దయనీయ క్లిష్టతకు కారణం 1972 నుండి రాష్ట్రములోని అర్చకుల సమస్యలను ప్రభుత్వాలు పరిశీలించలేదు. 1976 లో ప్రధాని అర్చకులకు ఇచ్చిన హామీలను అమలు పర్చనందునే అప్పటి ముఖ్యమంత్రి, దేవాదాయ మంత్రి పదవులను కోల్పోయారు.

ఇప్పటి ముఖ్యమంత్రి కూడా అర్చకుల సమస్యలను పరిశీలించనందుననే చిక్కులు కొనితెచ్చుకుంటున్నారు.

ప్రధాని సత్వరమే జోక్యం కల్పించుకుని రాష్ట్ర నాయకత్వానికి ఆంధ్ర ప్రతినిధిని సూచించవలసిందిగా కోరుతున్నాం

— — ః— —

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, జూలై 15 : ఇక్కడ ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణ నది నీటి మట్టం ఈ రాత్రి 9 గంటలకు 12.3 అడుగులకు తగ్గింది. బుధవారం ఉదయానికి 12 అడుగులకు తగ్గి, వరద హెచ్చరికలను ఉపసంహరించే అవకాశం ఉండగలదని అధికారులు భావిస్తున్నారు.

రిహార్సలు హాలు ఆవశ్యకత

[ఆంధ్రజ్యోతి ప్రతినిధి]

గుంటూరు, జూలై 15 : నాటక రంగానికి ప్రసిద్ధి చెందిన గుంటూరు పట్టణంలో అవుత్సాహక నటీనటులకు రిహార్సల్స్ జరుపుకొనేందుకు ప్రత్యేకమైన హాలులేక పోవడం విచారకరమని ప్రసిద్ధ నటుడు శ్రీ తుర్లపాటి రాధాకృష్ణమూర్తి పేర్కొన్నారు. రంగస్థల కళాకారుడు శ్రీ వజ్రాల్వారి కొండలరావు మోయార్డం బాలానంద కేంద్రంలో జరిగిన నాటక భాగ, ఏకపాత్రాభినయ ప్రదర్శనం అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఇల్లలో రిహార్సల్స్ చేయడానికి, రిహార్సల్సుకు ధియేటర్లు భరించలేనంతటివని, రిహార్సల్స్ జరిగితేనే తప్ప అవుత్సాహకులు కళ రాణించదని అన్నారు. శ్రీ కొండలరావు ఒకప్పటి నటన కౌశలాన్ని ఆయన వెలిపుచ్చారు. పట్టణంలో రిహార్సల్సుకు ప్రత్యేకం మచ్చిన పాలిటీ వారిని కోరారు.

ఈ కార్యక్రమంలో భాగంగా "రాయబారం"లో ఒక సీను ప్రదర్శించారు. కృష్ణ పాత్రధారి శ్రీ పంకజూరి నారాయణ గౌడకౌశలం, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. శ్రీ తుర్లపాటి రాధాకృష్ణ దుర్యోధన పాత్ర నిర్వహణ, శ్రీ ఎస్. సత్యనారాయణమూర్తి అర్జున పాత్ర నిర్వహణ ప్రేక్షకులను ఆకట్టుకొన్నాయి.

లోక్‌సభలో శ్రీ మహాజన్ వివరణ

కాంబేలో సాగర విద్యుత్ కేంద్ర స్థాపనకు పరిశోధన

న్యూఢిల్లీ, జూలై 15 : కాంబే సింధు శాఖలో సాగరతరంగ విద్యుత్ కేంద్ర సంస్థాపనకు సంబంధించిన పరిశోధనా కార్యక్రమం త్వరలో ఆరంభమవుతుందని లోక్‌సభలో నేడు విద్యుత్‌శాఖ సహాయ మంత్రి శ్రీ విక్రమ్ మహాజన్ తెలియజేశారు. ఈ పథకానికి కొన్నికోట్ల రూపాయలు కేటాయించబడింది.

శ్రీ జె. డి. జడేజా అడిగిన అనుబంధ ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ మహాజన్, ప్రైవేటు నిపుణులు ఈ విషయంలో మూడు స్థానాలను గురించి పరిశీలించారని అందులో కాంబే సాగర విద్యుత్ కేంద్రం నెలకొల్పడానికి అనువుగా ఉన్నదని చెప్పారని అన్నారు.

వ్యాపార స్థాయిలో నడుస్తున్న సాగర విద్యుత్ కేంద్రం ప్రస్పులో మాత్రమే ఉన్నదని దానికి చెందిన నిపుణులను ఇక్కడ పరిశీలనకు ఆహ్వానించడం జరిగిందని ఆయన చెప్పారు.

శ్రీ జడేజా సమాధానంచెప్తూ మంత్రి— గుజరాత్ సహా దేశంలోని వివిధ ధర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరాను ఎక్కువ చేసేందుకు సెక్కు చర్యలు తీసుకొనబడుతున్నాయని అన్నారు.

గుజరాత్ విద్యుత్ మండలి క్రింద నున్న విద్యుత్ కేంద్రాల పథమన్య బొగ్గు అభిరుచకపోవడంకారణ, నిర్వహణ ఆని మంత్రి అన్నారు. నిర్వహణ సామర్థ్యం పెరిగితే విద్యుదుత్పత్తి 10 శాతం పెరిగి ఆర్థిక సమస్య తీరుతుందని ఆయన అన్నారు.

బార్ పేటలో నిషేధాజ్ఞలు

గౌహతి, జూలై 15 : బార్‌పేట సబ్ డివిజన్‌లో 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు జారీ అయినాయి.

శ్రీ అటల్‌బిహారి వాజ్‌పేయీ సూచన

ఈశాన్య భారత సమస్యలపై జాతీయ కమిషన్ అవశ్యకత

ఆగర్తలా, జూలై 15 : ఈశాన్య భారత సమస్యల పరిశీలనకు ఒక జాతీయ కమిషన్‌ను నెలకొల్పాలని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎ. బి. వాజ్‌పేయీ నేడు సూచించారు.

విలేకర్లతో మాట్లాడుతూ ఆయన, ఆ కమిషన్‌లో సాంఘిక విజ్ఞానవేత్తలు, ఆర్థిక వేత్తలు, జనాభా శాస్త్రజ్ఞులు, రక్షణ నిపుణులు, విభిన్న దృక్పథాలకు చెందిన రాజకీయ నాయకులు ఉండాలని అన్నారు.

శ్రీ వాజ్‌పేయీ బృందం ఇక్కడి రెండు రోజులు పర్యటించింది. నేడు వారు సిల్చర్ వెళ్తారు. ఈ ఉదయంవారు వివిధ అస్సత్రులకు వెళ్లి, క్రిందటి నెల పోరాటకారిగురి అయినవారిని చూసి వచ్చారు.

ఈశాన్య మండలం లోని పరిస్థితి ప్రజలనాత్మకంగాను జాతీయ సమగ్రతకు, భద్రతకు ప్రమాదకరంగాను ఉందని శ్రీ వాజ్‌పేయీ అన్నారు.

ఈ మండలంలోని అస్థిర పరిస్థితులకు దోహదం చేస్తున్నవానిలో విదేశీధన ప్రవాహం ఒకటని ఆయన అన్నారు. గిరిజనులకు భారత దేశంతో సంబంధంలేదని విదేశీ మిషనరీలు నిరంతరంగా నూరిపోస్తున్నారని కూడా ఆయన అన్నారు.

ఇతర కారణాలలో, విదేశీయుల ప్రచ్ఛన్న ప్రవేశాలవల్ల భూములు, తదితర వనరులపై వత్తిడి పెరగడం, తమ పని అభద్రతకు గురయ్యిపోతుందనే స్థానికుల భయాన్ని కొనగించలేకపోవడం ఉన్నాయని ఆయనఅన్నారు.

త్రిపురలో తీవ్రవాదుల దాడి : 11 ఇళ్లు దగ్ధం

ఆగర్తలా, జూలై 15 : త్రిపురలోని చల్లాహాంగ్ మార్కెట్‌పై త్రిపుర ఉపజాతి సమితికి చెందిన తీవ్రవాదులు యీ నెల 11వ తేదీ రాత్రి దాడి జరిపినప్పటి నుంచి అమర్‌పూర్ సబ్ డివిజన్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తీవ్రవాదులు జరిపిన దాడిలో 11 ఇళ్లు తగులబడిపోయాయి. కొన్ని దుకాణాలు కూడా దగ్ధమైనాయి. దుకాణాలను తీవ్రవాదులు దోచుకొన్నారు.

భద్రతా దళాలు ఆ ప్రాంతానికి వెంటనే వెళ్లారు. తీవ్రవాదులు కొన్ని సేపు కాల్పులు జరిపి పారిపోయారు.

తీవ్రవాదులకోసం గాలింపుకొనసాగుతున్నది

తరణార్థుల శిబిరాలలో మలేరియా వ్యాధిని నిరోధించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. మొత్తం 32 శిబిరాలలో 115 వేలమంది శరణార్థులను వారి స్వగ్రామాలకు తరిగి పంపేశారు. ఇంకా 140 శిబిరాలు ఉన్నాయి. వీటిలో శరణార్థుల సంఖ్య 129 వేలు.

నాయకత్వం మార్పునకు విజ్ఞప్తి

గుంటూరు, జూలై 15 : రాష్ట్ర వ్యాప్తంగా కొంతకాలంగా ప్రభుత్వ కార్యక్రమాలు స్తంభించిపోయినందున ఆంధ్ర పీసియస్ నాయకుడికి ముఖ్యమంత్రి బాధ్యత అప్పగించి, ఇందిరాకాంగ్రెసు పేరుతో వినతిపత్రం పంపించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల యూత్ కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ జె. కోటేశ్వరరావు బివారావాడు ప్రధానికి టెలిగ్రామ్ పంపారు. [స్వ.వి.]

సంయుక్త నదీజలాల కమిషన్‌లో

నేపాల్ సభ్యత్వానికి బంగ్లాదేశ్ పట్టుదల

న్యూఢిల్లీ, జూలై 15 : భారత్, బంగ్లాదేశ్ సంయుక్త నదీజలాల కమిషన్‌లో గంగానదీ ప్రవాహంలో భరం పెంచడమను బంగ్లాదేశ్ చేసిన ప్రతిపాదన పరిశీలనను పై సంయుక్త నదీజలాల కమిషన్‌ను ఎంబంధించిన పరిశీలక బృందంలోగాని, సోల్‌ను సభ్యులనా చేయాలనిబంగ్లాదేశ్ వ్యక్తం చేసిన కోర్కె భారత్ నమ్మతించి లేకున్నది.

జూలై 9 నుంచి 11 వరకు ఢాకాలో జరిగిన కమిషన్ 19వ సమావేశం ఫలితం గురించి నేడు పార్లమెంటులో వివరించారు కేంద్ర మంత్రి శ్రీ కేదార్‌పాండే ఒక ప్రకటనలో పై విషయం వెల్లడి చేశారు.

బంగ్లాదేశ్ తన కోర్కెను గురించిపట్టిన పట్టుదల వలనను, 1977 నవంబరు ఒప్పందం షరతుల నవరించి ఆ కోర్కెను భారత ప్రభుత్వం ఆమోదించజాలనందునను గంగా నదితో ప్రవాహాన్ని పెంచ చేసేందుకు భారత సంస్థాదేశ్‌లు ప్రతిపాదించిన చెరి ఒక పథకం [ముఖ్యం రెండు పథకాలు] గురించి లభ్యతు వాలు పరిశీలించేటందు కూడా పిలు కాలేదని, శ్రీ పాండే పేర్కొన్నారు.

ఈ పని మూడేళ్ల కాలంలోపూర్తి కావలసి ఉంది.

1977 నవంబరు ఒప్పందం ప్రకారం జరిగించబడిన బాధ్యత ప్రకారం యీ అధ్యయనాలను కమిషన్ మూడు సంవత్సరాల్లో పూర్తిచేసి, రెండు పథకాల్లో ఏది ఆచరణ సాధ్యమో, అర్థికంగా ఏదియుక్తమో సిఫార్సు చేయవలసి ఉంటుంది.

ఇంకా యీ పనిముగియుటానికి నాలుగు నెలలు కాలమే మిగిలివున్నది అయినా కమిషన్‌కు అధ్యయనాలను ప్రారంభం చేయుటయేసాధ్యం కాలేదు.

కేశవరావు విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

రిస్తూ, ఈ పరిస్థితి కొనసాగకుండా సత్వరం పరిష్కారం చేయవలసిందిగా ప్రధానికివిజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఒక పర్యాయం ఢిల్లీవెళ్లి ప్రధానితోను ఇతరకేంద్ర నాయకులతోను చర్చించి రావడం మంచిదని శ్రీ కేశవరావు తమ వ్యక్తిగత అభిప్రాయంగా చెప్పారు.

రాష్ట్రంలో కలహించుకుంటున్న వర్గాలను వెంటనేసమావేశపరచడానికి శ్రీమతిగాంధి చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు [ఐ] పార్టి ఐక్యతను సమగ్రతను పరిరక్షించవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో సంక్షోభం నెలకొన్నదనిఆయన అంగీకరిస్తూ పరిపాలనలో ప్రతిష్టంభన వల్ల అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని ఆయన వివరించారు. రాష్ట్ర వ్యవహారాలపై శ్రీమతిగాంధి తీర్పును వదిలి వేయగలని ఆయన అన్నారు.

ధరల అదుపు వ్యూహానికి బడ్జెట్ దర్పణం: శ్రీ వెంకటామన్ వివరణ

మద్రాసు, జూలై 15 : ప్రభుత్వం అమలుపరిస్తున్న ధరల అదుపు వ్యూహాన్ని తమ బడ్జెట్‌లోని ప్రతిపాదనల్ని ప్రతిబింబిస్తాయని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వెంకటరామన్ నేడు అన్నారు.

ఢిల్లీ నుంచి రాగానే ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, ధరల అదుపు చిత్రకు అధికోత్పత్తి పెంచ ఆధారపడుతుందని, అందుకుగాను అనేక ప్రోత్సాహాలు కల్పించబడ్డాయని అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం నిర్వహిస్తే తర్వాత ధరలు ఎక్కువగా పెరిగాయనే ఆరోపణను వివాదాస్పదంచేస్తూ, శ్రీ వెంకటరామన్— ధరల పెరుగుదల మధ్యస్థత్వం పరిశీలించబడుతోంది అన్నారు.

వంటనూనె ధరల పెరుగుదలను గురించి ప్రస్తావించగా—దేశంలో ఉత్పత్తి అయ్యే వంటనూనెలో 65 శాతం కిలో రు.2.85 లకు అభిస్తున్నదని, మిగిలిన పాతిక శాతం ధర పెరుగుదల మామూలుగా

రాష్ట్ర లోక్‌దళ్ కార్యవర్గ విజ్ఞప్తి

సువీస్ ప్రత్తి నిల్వలను ప్రభుత్వం కొనుగోలుచేయాలి

హైదరాబాద్, జూలై 15 : ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రముఖంగా గుంటూరుజిల్లాలో రైతులవద్ద నిల్వ ఉండిపోయిన సువీస్‌పత్తి ప్రభుత్వం సేకరించాలని ఆంధ్రప్రదేశ్ లోక్‌దళ్ కార్యవర్గం కోరింది.

ఈవారం ఇంతకుముందు విజయవాడలో చేసిన తీర్మానంలో, ప్రభుత్వ ప్రోత్సాహం వల్ల రైతులు సువీస్‌పత్తిని ఎక్కువగా వేశారని, అయితే ప్రభుత్వం సేకరణకు ఏర్పాటు చేయనందువల్ల రైతులవద్ద నిల్వలు దిగబడిపోయి నాయని కార్యవర్గం అన్నది.

జనతా ప్రభుత్వం ఆరంభించిన గ్రామీణ పారిశ్రామిక కృషిని ప్రభుత్వం శీఘ్రతరంగా నిర్వహించాలని, ఉపాధి కల్పనలో దుర్బల వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిరుద్యోగులకు భృతి ఇవ్వాలని మరొక తీర్మానంలో కార్యవర్గం కోరింది.

—:o:—

వరకట్నపీడిత స్త్రీల ఆత్మహత్యలు మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూలై 15 : స్టవ్‌లు, వస్త్రమంటంకు వ్యతిరేకంభవించిన అనేక కేసులలో అట్టి సంఘటనలకు కారణం వరకట్నం కాదని ఢిల్లీ [పజనర] పోలీస్ డెప్టీ కమిషనర్ ఇటీవల [పకటించిన విషయం పభుత్వానికి తెలుసా అనే [పశ్నకు తెలుసని, దేశీయాంగ సహాయమంత్రి శ్రీ యోగేంద్ర మక్వానా లోక్‌సభలో జవాబు చెప్పారు.

అటువంటివన్నికేసులలో సరైన శవపంచాయితీ కార్యకలాపాలు, సి.ఆర్.పి.సి. 174 సెక్షన్ క్రింద జరుపబడినవని, శ్రీమతి [పమీలా దండావతే, శ్రీ అరవింద నేతమ్‌లకు, [వాత మూలకంగా మంత్రి జవాబు చెప్పారు.

వరకట్నం సొమ్ము తెమ్మని జబరంతం పెట్టి వేధించినందువలన స్త్రీలు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు 1979లో ఒకటి, యీ ఏడాది జూన్ 15 వరకూ నాలుగు,పశ్చిమ ఢిల్లీ జిల్లాలో నమోదు అయినవి, అవి [పకటించారు.

కోలారు గనులలో తప్పకాల హెచ్చింపు

న్యూఢిల్లీ, జూలై 15 : 1979—80లో కోలారు గనులలో 1560 కె. జి. ల బంగారము, 1980—81 తొలి సగంలో 375 కె. జి. ల బంగారము ఉత్పత్తి అయిందని కేంద్ర గనుల శాఖమంత్రి శ్రీ [పణబ్ ముఖర్జీ నిన్న లోక్‌సభలో తెలియజేశారు.

ఇటీవల బంగారం ధరలు పెరగడంతో తక్కువ స్థాయి బంగారు ఖనిజం త్రవ్వకం కూడా గిట్టుబాటుగానే ఉందని, అందువల్ల గనుల కంపెనీ ఈ మాదిరి ఖనిజం త్రవ్వకాన్ని ఎక్కువ చేయడానికి [పణాళిక వేసిందని ఆయన శ్రీ ఎస్. ఎం. కృష్ణకు ఇచ్చిన లిఖిత సమాధానంలో తెలియజేశారు.

[పస్తుతం ఉన్న గనులలోనే, కోలారు మండలం లోనే ఖనిజపు ఉనికిని గుర్తించడానికి తీవ్రమైన అన్వేషణ కార్యం జరుగుతున్నదని మంత్రి అన్నారు.

—:o:—

దవ్వోల్బణం ఫలితంగా ఈనాడు రూపాయి విలువ 22.12 పైసలు!

న్యూఢిల్లీ, జూలై 15 : దవ్వోల్బణం వల్ల గత 3 దశాబ్దాలలో రూపాయి విలువ ముప్పాతిక వంతుకు మించి తగ్గిపోయింది.

1949 నాటి రూపాయివిలువతో పోలిస్తే ఇప్పటి రూపాయి విలువ కేవలం 22.12 పైసలని లోక్ సభలో నిన్న ఆర్థిక శాఖ ఉప మంత్రి శ్రీ మగన్‌భాయ్‌జారత్ ఒక [పశ్నకు లిఖిత సమాధానంలో తెలియజేశారు.

అఖిల భారత కార్మిక వినియోగదార్ల ధరల సూచిక [పకారం 1949లో రూపాయి విలువ 100 పైసలయితే, 1957లో అది 90.09 పైసలు, 1967లో 47.85 పైసలు, 1977లో 25.64 పైసలు, 1979లో 23.53 పైసలకు దిగజారిపోయిందని ఆయన వివరించారు.



రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి సోమవారం ఉదయం ఢిల్లీ నుంచి హైదరాబాదు వచ్చినప్పుడు విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం, ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి, హైకోర్టు [పధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడికుప్పుస్వామి [పభృతులు ఘనమైన స్వాగతం ఇచ్చారు.

రేపల్లె రక్షిత నీటిసరఫరా పథకం

రేపల్లె, జూలై 15 : రేపల్లె మున్సిపాలిటీ వారు సమీకృత రక్షిత నీటి సరఫరా పథకమును, 39 లేరూపాయలఖర్చుతో సర్వేచేయించి 1978 ఫిబ్రవరి నెలలో రు. 28.03 లక్షలరూపాయల అంచనాతో నిర్ణయించారు. [పజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీరు అనుమతించారు.

పిమ్మట [పభుత్వమువారు పునరాలోచన మొదలించి సెప్టెంబరు 78లో ఈ పథకమును [పక్కకు పెట్టారు. 35వేల జనాభాకు రెండు మైళ్లలో జీవనది కృష్ణానదిహామీ వుండి కూడా మంచినీటికి నోచుకోనని దురదృష్టమునకై [పభుత్వానికి విజ్ఞప్తి చేయగా 79 జూలైలో [పభుత్వపువారు పునరాలోచన మొదలించి [పజారోగ్యశాఖ ఇంజనీరు వారి పేరిట మునిసిపల్ జనరల్ ఫండ్స్ నుండి రు. 5 లక్షలు రూపాయలను డిపాజిట్ చేయగోరి. రేపల్లె మున్సిపాలిటీ వారు 79 ఆగస్టు 13వ [పజారోగ్యశాఖ ఇంజనీరింగు డిపార్టుమెంటు పేరిట డిపాజిట్‌ను చెల్లించి యుండిరి. అయితే ఈ రక్షిత నీటిసరఫరా పథకపు అంచనాలు మారి రు. 30.80 లక్షలుగా నిర్ణయించిరి. ఈవి [త్తము సొమ్ము అప్పుచేసి పథకమును అమలు జరుపుటకు [పభుత్వము వారు 3వ వంతును, జీవిత భీమా సంస్థ వారి నుండి రెండు వంతులును 10 శాతం వడ్డీతో అప్పు చేయతలపెట్టిరి. ఇందు [పభుత్వము వారినుండి రెండు డఫాలుగ రు. 10.561 లక్షల రూపాయలను తీసుకొని మున్సిపాలిటీ వారు తమ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించియున్నారు. రు.5.00 లక్షలతోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [[పజారోగ్యశాఖ] గుంటూరు వారిపేరిట జమ చేసియున్నారు. మరియు మంచినీటి చెరువు కొరకు సలుబది యకరముల భూమిని స్వాధీన మొనరించుకొనియున్నారు. [పజారోగ్య శాఖమూపరింటెండింగ్ ఇంజనీరు గుంటూరు వారు, చెరువు, టాంకు, పైపు లైనుల నిర్మాణం టెండర్లను పిలిచియున్నారు. ఒక లక్షగాలన్ల పట్టగల టాంకును నిర్మింప తలపెట్టారు. రేపల్లె మున్సిపాలిటీకి 1 నుండి కిలో మీటరుల దూరములో రిజర్వాయరు నిర్మాణము జరుగనున్నది. రేపల్లెలోని 35 వేల జనాభాకు ఆధునిక భావిలో రక్షిత మంచి నీరు లభించగలదు. ఈ స్కీమునే నిస్తరింపజేసి రాబోవు కాలములో రెండు అదనపు టాంకుల నిర్మాణములో 65 వేల జనాభాకు సరిపడునట్లు అభివృద్ధి చేయుటకు అవకాశము కలదని రేపల్లె మున్సిపల్ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు శ్రీ [పసాద్ ఆంధ్ర పత్రిక విలేకరికి తెలిపిరి [స్వ.వి.]

—:o:—

జి. వి. కేష్కర్ మృతి

పూనా, జూలై 15 : కేసరి, తరుణ్ భారత్ మాజీ సంపాదకుడు శ్రీ గజానన్ విశ్వనాథ్‌కేష్కర్ తన 82వ ఏట నేటి తెల్లవారు జామున ఇకలేరు కాలధర్మం చెందారు. మహాత్మాగాంధి హత్య కుట్ర కేసు గురించి జి. ఎల్. కపూర్ సంఘం సమర్పించిన నివేదికలో శ్రీ కేష్కర్ పేరు [పధానంగా [పస్తావించబడింది.

5గురి [పాణాలు తీసిన శస్త్ర చికిత్స

బెంగుళూరు, జూలై 15 : బెంగుళూరు జిల్లాలోని హరేరామనహళ్లి గ్రామంలో 30 సంవత్సరాల వయస్సు కల ఒక మహిళకు కొంత కాలం [క్రితం సంతాన నిరోధ శస్త్ర చికిత్స జరిగింది. అప్పటి నుంచీ ఆమెకు కడుపు నొప్పి రావడం [పారంభమయింది. ఆనొప్పి రాను రాను భరించరానిదిగా తయారయింది.

ఆ మహిళ నిన్న బాధను ఇంకే మాత్రం భరించలేక తన పల్లెకు పిల్లలను [రెండు మాసాల నుంచి ఆరేండ్ల వరకు వయస్సు ఉన్నవారు] బావిలో త్రోసివేసింది. తాను కూడా బావిలో దూకి ఆత్మహత్య చేసుకొన్నది.

పిఠాపురం తాలూకావారి తీర్మానం

వెనుకబడిన తరగతుల వారికి ఇండ్లస్థలాలు

పిఠాపురం, జూలై 15 : పిఠాపురం తాలూకా వెనుకబడిన తరగతుల సంఘం కార్యవర్గ సమావేశం శ్రీ పిల్లి తిరుపతి రావు అధ్యక్షతను జరిగింది.

ఈ సమావేశానికి తాలూకా పల్లమూలల గ్రామాల నుండి సంఘాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు హాజరయారు. తొలుత యువజన నాయకుడు సంజయ్‌గాంధి అకాల మరణానికి మనస్సు పాటించి సంతాపం తెలియజేశారు.

శ్రీ పిల్లి తిరుపతిరావు మాట్లాడుతూ నేటి [పభుత్వం గ్రామాల పేద [పజల సమస్యలు, కోర్కెలు ఏమి పరిష్కారం చేయలేక పోతుందనియు రాష్ట్రవ్యాప్తంగా గీత పరిశ్రామికులు సత్యాగ్రహాలు చేసి అనేక ఆందోళనలు చేసినప్పటికీ వారి కోర్కెలు సమస్యల నేటి వరకు పరిష్కారం చేయలేదని [పభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. పిఠాపురం తాలూకాలో అనేక గ్రామస్థులు బలహీనవర్గాలవారు వెనుకబడిన తరగతులవారు ఇండ్ల స్థలములు గురించి సుమారు ఆరు సంవత్సరముల నుండి దరఖాస్తులు చేయుచు [పభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుచున్నప్పటికీ [పభుత్వం నేటి వరకు ఇళ్ల స్థలములు ఇవ్వలేదని ఆరోపించారు.

శ్రీ నరాల క్రిష్ణమూర్తి మాట్లాడుతూ రేడియోలోను, [పత్రికలలోను భూటక [పచారం తప్ప ఆచరణలో ఏమీ చేయుట లేదని [పభుత్వాన్ని విమర్శించారు. శ్రీ బత్తిన సన్యాసిరావు పేడిసెట్టి చంద్రరావు, పోలవరపు అప్పారావు, గుబ్బల వీర్రాజు [పభృతి అప్పారావు [పభృతులు [పసంగించారు.

గ్రామ సంఘాలను వెంటనే పునరుద్ధరించాలనియు, ఇండ్ల స్థలములు వెంటనే ఇప్పుడుపోతే ఆందోళనకు పూనుకోవాలని శ్రీ దానం సూచించారు.

నాలుగు నెలలుగా జీతాలు అందని ఆర్. ఎం. పి. లు

ఖమ్మం, జూలై 15: కృష్ణా జిల్లాలోని పంచాయితీ సమితిలోని వివిధ విభాగాలలో పని చేస్తున్న ఆర్. ఎం. పి. ల విషయం జీతాల పరిశీలిస్తే వీరి స్థితి ఎవరికైనా జాలి కల్గిస్తుంది. వీరికి జీతాలు యివ్వటంలో మూడు బకాయిలు యివ్వటం లో అధికారులు — ఉద్యోగులు యిబ్బంది పెడుతుంటారని వినపడుతున్నది.

గత 4 మాసాలుగా గన్నవరం బ్లాకులో ఆర్. ఎం. పి. లకు సబ్సిడీ యివ్వడం లేదని కలవపామూరు ఆర్. ఎం. పి. కి. కూడా యిది యివ్వలేదని మొవ్వ బ్లాకులో జనరల్ ఫండ్స్ లేవని జూన్ నెల జీతాలు యివ్వలేదని, వీరి జిల్లా సంఘంకు అదిన వార్తలవల్ల తెలుస్తున్నది.

వీరికిచ్చే సబ్సిడీ రు. 200 లు మాత్రమే. ఎంతో కాలంగా వీరు పని చేస్తున్నా అధీకృతంగా [పమోషన్లు యివ్వాలనే నిబంధనలు వున్నా యివ్వటం లేదట. కొత్తగా వీరికి రిక్రూటు మెంటు అంటూ పెట్టారని, రిక్రూటు అయ్యే వారికి వెన్నను యివ్వాల్సి వున్నా ఆ సౌకర్యం కూడా వీరికి లేదని చెప్పబడింది.

ఈ ఆర్. ఎం. పి. ల క్రింద పని చేసే సర్వంట్లుకు రు. 290—340 స్కేలు యిస్తూ, ఆర్. ఎం. పి. లకు వర్సులకు జీతాలు పెంచలేదని 1.5.1980నుండి పంచాయితీరాజ్ జి. ఒ. 432 [పకారం ఆర్. ఎం. పి. లకు రు. 300 లు, నిర్ణయించారని, అయితే కూడా సర్వెంట్సు కింటే తక్కువేనని, అయినా జిల్లా మొత్తంలో ఈ కొత్త సబ్సిడీ రు. 300లు ఒక్కరికైనా కలవారు సమితిలోనే తప్ప మరెక్కడా యివ్వటం లేదని, నిధుల కొరత సాకు చూపుతున్నారని 1976 లో [పసాద్ కమిటీ వీరికి స్కెల్‌స్కేలు రు. 290—520గా సిఫార్సు చేస్తే 78 లో కృష్ణాస్వామికమిటీ స్కెల్ స్కేలు సు రెగ్యులరు స్కేలుగా సిఫారసు చేసినా అది కూడా ఆచరణలోకి రాలేదని చెపుతున్నారు.

బాపట్లలో బ్రహ్మంగారి చరిత్ర హరికథాగానం

బాపట్ల, జూలై 15 : స్థానిక భావనారాయణస్వామి వారి ఆలయంలో బాల కవి సువర్ణపుంటాకంకణ శ్రీదేవు గిరిరాజయాచార్య భాగవతార్ శ్రీ బ్రహ్మంగారి చరిత్ర హరికథా గానం చేశారు.

శ్రీ బ్రహ్మంగారి కళ్యాణ సందర్భంలో శ్రీ దామగార్ని కరు దుర్గా [పసాదరావు దంపతులు సూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.

గిరి, సంజయ్ మృతికి మిఠాయిదార్ల సంతాపం

[ఆంధ్రపత్రిక [పతినిధి]

గుంటూరు,జూలై 15: శ్రీ వి. వి. గిరి, శ్రీ సంజయ్‌గాంధి మృతికి గుంటూరు పట్టణ మిఠాయిదార్ల సంఘం తమ తరఫు సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఇక్కడి సంజయ్‌గాంధి భవన్‌లో జరిగిన సమావేశానికి [పముఖ న్యాయవాది శ్రీ అంగంపెట్టి శేషయ్యరావు అధ్యక్షత వహించారు. శ్రీ సంజయ్ చిత్రపటాన్ని ఆయన ఆవిష్కరించారు. సంజయ్‌గాంధిభవన్‌ను అధునాతనంగా పునర్నిర్మించేందుకు ఎం వారు రూ 116లు విరాళం [పకటించారు. మంగళవారం సమావేశంలో సర్వశ్రీ శేషయ్యరావు, మోహన్‌లాల్‌బోషి, రతన్‌లాల్‌బోషి, పలుకంచలమయ్య వార్లు మాట్లాడారు, శ్రీధరశాస్త్రి [పసంగించారు.

ఇరాన్ మాజీరాజు ఆరోగ్యం విషమం

కయిరో, జూలై 15 : ఇరాన్ మాజీ రాజు మహ్మద్ రెజాపహ్లవీ ఆరోగ్యం మరింత విషమించినదని, అయనకు పేరో శస్త్ర చికిత్స అవసరమని ఆల్. అహ్రామ్ పత్రిక నేడు తెలియజేసింది.

కేంద్ర మంత్రి శ్రీ శివశంకర్‌కు సన్మానం

మద్రాసు, జూలై 15 : కేంద్ర న్యాయ శాఖామంత్రి శ్రీ పి. శివశంకర్‌ను ఎల్. వి. ఆర్. చారిటీస్, వేనేజింగ్ ట్రస్టీ, స్థానిక హోటల్ తాజ కోరమాండల్‌లో జూలై 10న సత్కరించింది.

సన్మాన సభకు తమిళనాడు గవర్నర్ శ్రీ [పభుదాస్ పట్వారీ అధ్యక్షత వహించారు.

శ్రీ శివశంకర్, శ్రీ ఎల్. వి. రామయ్య తక్కువ స్థాయినుండి స్వయం కృషితో ఉన్నతస్థాయికి చేరుకున్నారని గవర్నర్ పేర్కొన్నారు.

వేదగాయని శ్రీమతి వసంత [పార్థస గీతంతో సభా కార్యక్రమం [పారంభమైంది.

వందితుల వేద [పవచనాల మధ్య శ్రీ శివశంకర్‌ను శ్రీ ఎల్. వి. రామయ్య శాలువతో సన్మానించారు.

తులనాడు మంత్రులు శ్రీ ఆరంగ నాయగం, శ్రీ ఆర్. ఎం. వీరప్పన్, శ్రీ హెచ్. వి. హండే వేదికనలంకరించారు.

అనేక మంది న్యాయమూర్తులు కూడా సభకు విచ్చేశారు.

శ్రీ ఎల్. ఆర్. మనోహర్ తొలుత స్వాగతం పలికారు.

శ్రీ శివశంకర్ గుణగణాలను శ్రీ ఎల్. వి. రామయ్య [పశంసించారు.

దక్షిణాదిలో సుప్రీం కోర్టు కొంత కాలమైన పనిచేసేట్లు చూడాలని తమిళనాడు న్యాయశాఖ మంత్రి శ్రీ పొన్నియన్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎల్. వి. రామయ్య చేస్తున్న సేవలను మద్రాసు హైకోర్టు మాజీ [పధాన న్యాయమూర్తి శ్రీ టి. రామ్‌[పసాద్‌రావు [పశంసించారు.

శ్రీ ఎల్. ఆర్. శివ[పసాద్ వందన సమర్పణ చేశారు.

రు. 43 కోట్లతో పశ్చిమ గోదావరి పరపతి [పణాళిక

ఏలూరు, జూలై 15 : ఈ ఏడాది పశ్చిమ గోదావరి జిల్లా పరపతి [పణాళిక 43 కోట్ల 14లక్షల రూపాయలని జిల్లా కలెక్టరు శ్రీ బి. దానం వెల్లడించారు.

సోమవారంనాడిక్కడ జరిగిన రెండవ జిల్లా సలహా సంఘ సమావేశంలో కలెక్టరు జిల్లాలో బ్యాంకులు పని చేస్తున్న తీరును సమీక్షిస్తూ బ్యాంకువారు పంటల బుణాలను ఎక్కువగా ఇవ్వాలని కోరారు.

ఆర్థిక సహాయ సంస్థలు ముందుకు రాకపోతే దేశాభివృద్ధి [పభుత్వం వల్ల సాధ్యపడటం కష్టమని ఆయన అన్నారు.

పరపతి [పణాళిక మొత్తంలో పంట బుణాల క్రింద రు. 36.48 కోట్లు, టరం బుణాల క్రింద రు. 4.2 కోట్లు, పరిశ్రమలకు రు. 1.94 కోట్లు, సేవా రంగానికి రు. 51 లక్షలు కేటాయించబడినట్లు కలెక్టర్ వివరించారు.

బి. టి. డి. ఎ., బి. ఆర్. డి. పి., తదితర పథకాల క్రిందకు గాని ప్రాంతాలపై బ్యాంకువారు శ్రద్ధ వహించాలని శ్రీ దానం సూచించారు.

గిరిజన ప్రాంతాలలో కొత్త బ్యాంకు శాఖలను [పారంభించడానికి రిజర్వు బ్యాంకు వారు నిబంధనలను సడలించాలని సమావేశం కోరుతూ తీర్మానించింది.

కొత్త బ్యాంకు శాఖల ఏర్పాటు విషయంలో జిల్లా అధికారులు రాష్ట్ర [పభుత్వంతో సంప్రదించవచ్చునని రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ అసిస్టెంట్ చీఫ్ ఆఫీసరు శ్రీ కె. ఎల్. ముఖర్జీ చెప్పారు.

పరపతి [పణాళిక అమలులో బి.డి.ఓ.లు ఇస్తున్న సహకారాన్ని ఆంధ్రాబ్యాంకు లీడ్ బ్యాంకు శాఖ [పధానాధికారి శ్రీ కె. వెంకటాద్రి [పశంసించారు.

బి. ఆర్. డి. పి. పథకాలను గురించి ఆ సంస్థ [పాజెక్టు అధికారి శ్రీ కె. పట్టాభి రామమూర్తి వివరించారు.

శ్రీ ఎన్. ఆర్. కె. [పసాద్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

—:o:—

మద్రాస్ మార్కెట్

మద్రాసు జూలై 15 :

వేరుసెనగపప్పు	390 00
వేరుసెనగగింజలు లేదు క్వం.	1060—00
ఇప్పనూనె నిన్నటివో వేరుసెనగ	
నూనె చిల్లరధర కేజీ	11—50
నువ్వులి 16.5% శుద్ధ అమ్మకం	
నువ్వులతో సహా	200—205
ఫ్రంటి వేరుసెనగనూనె	192—202
పామాయిల్	1068 00
ఆముదం క్వం. మద్రాసు	730—00
కొబ్బరి నూనె	120—122
కొబ్బరి నూనె డబ్బా	313—0
చిల్లర ధర	19—75
నువ్వులనూనె	1150—00
ఆవ నూనె	220 00
చిల్లర ధర 20 కి. బరువు	14—00
వేరుసెనగనూనె చెన్నై	108—100
ఎండుదార	685—690
మద్రాసు కొడిగుడ్డు డజను	4—80
బార్ సిల్వర్	2580—00
లోకల్ సిల్వర్	2530—00
రిటైల్	26 30
బంగారం	1465—00
22 క్యారెట్ బంగారం	135—50

బొంబాయి మార్కెట్:

బంగారం	1315—00
నెంది	2490—00

కలకత్తా మార్కెట్టు

నెంది	2475—00

గుడివాడలో జూదగృహాలపై పోలీసుల దాడులు

గుడివాడ, జూలై 15 : డి. ఎస్. పి. శ్రీ టి. వి. కృష్ణారావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. సత్యనారాయణల పర్యవేక్షణలో గుడివాడ పోలీసులు పట్టణంలోని జూదగృహాలపై దాడులు జరిపి, 15 మందిని, అదుపు చేశారు. జూదపు సొమ్మగ్రహి స్వాధీనం చేసుకున్నారు.

8మంది జూదరులకు గుడివాడ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ పి. సోహన్ గంగయ్య 100 రూపాయల చొప్పున జరిమానా విధించారు. సుగరలకొద్దీ ఇచ్చారు పనుతోంది.

పిఠాపురం సూపరింటెండెంట్ శ్రీ కృష్ణ అదేనుసారం సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ :శ్రీ ఎస్. సత్యనారాయణపర్యవేక్షణలో గుడివాడ పోలీసులు పిఠాపురంలో ఒకే జూదపు గృహంపై దాడి జరిపి, 23 మంది జూదరులను పట్టుకున్నారు.

గుడివాడ మేజిస్ట్రేట్ జూదరులకు జరిమానా 225 రూపాయలు జరిమానా విధించారు.

గిత్తల దొంగకు కఠిన కారాగారం

నందిగామ సమీపంలోని భూషణగుళ్ల గ్రామంలో 6వేల రూపాయలు ఖరీదు చేసే రెండు ఒంగోలు గిత్తలను అపహరించిన నేరానికి మనుమక్కు నరసింహులు అనే వ్యక్తికి జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ గంగయ్య6నెలల పటిన కారాగారశిక్ష విధించారు. పి. ఎస్. పి. [పైవేటు శ్రీ ఎస్. కె. జయచంద్ర ఈ కేసు వాదించారు. [స్వ.వి.]

నెలరోజుల బిడ్డకు కంతి ఆపరేషన్

నెల్లూరు, జూలై 15 : నెలరోజుల పసిగుడ్డు వెన్నెముక దిగువ భాగాన వాల్కగు అంగుళాల కంతిని జిల్లా [పభుత్వ ఆస్పత్రి ఒకటి శస్త్ర చికిత్సద్వారా తొలగించారు.

ఈ కంతి రాకుండా అడ్డుకోవడం వీలుకాక ఆ పసివాడికి విరోచనం కావడం లేదు.

నెలరోజుల పసిగుడ్డు వెన్నెముక వద్ద కంతికి శస్త్ర చికిత్సచేస్తే ప్రమాదం వస్తే [పమాదం ఉంటుందనీ అయినప్పటికీ ధైర్యంచేసి శస్త్ర చికిత్స చేసినట్లు డాక్టర్ సిగరి తెలియజేశారు. అయిన [పైవేటు డాక్టరుగా ప్రాక్టీసు చేస్తున్నారు.

ఆ పసివాడిప్పుడు కులాసాగానున్నాడు.

పోటు [పమాదం: ముగ్గురి మృతి

జలంధర్, జూలై 15 : ఇక్కడకు పది కిలోమీటర్ల దూరంలో ముందోలీ అనుకట్ట వద్ద నిన్న నాటు పడవ బోల్తా పడడంతో ముగ్గురు వ్యక్తులు మరణించారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు ఢిల్లీలో శాంతి వనానికి వెళ్లి సర్దారు సంజయ్ గాంధి సమాధిపై పూలదండలు వుంచి నివాళులర్పించినప్పటి చిత్రం

సమైక్యత ఆవశ్యకత: [పధానిపునరుద్ఘాటన

న్యూఢిల్లీ, జూలై 15: జాతీయసమైక్యత అత్యంత ఆవశ్యకమని [పధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిచ్చట ఢిల్లీ విద్యుత్ సప్లయ్ సంస్థలో పనిచేసే కొంతమంది కార్మికులతో సంభాషించినప్పుడు కొట్టి చెప్పారు.

జాతి [పయోజనాలే పిలుగా వారంతా సమైక్యంగా పనిచేయాలని శ్రీమతి గాంధి వారితో చెప్పినట్లు పేర్కొనబడింది.

కాంగ్రెస్ సాధించిందా, అధికారములో ఉన్నా లేదో సమస్యకాదు, [illegible] రాష్ట్రం ఏర్పడితే దేశం నుండుకు [illegible] కలిగి వెండలుం— అని [పధాని అన్నారు.

[illegible] సమైక్యతకు ఎదురవుతున్న కొన్ని విపత్తుల గూర్చి శ్రీమతి ఇందిరా గాంధి [పస్తావించి, ఉదాహరణకు [illegible] వేర్పాటువాద ధోరణులు [పజల్లో [illegible] అన్నారు. దేశం [పగతికి [పజలు సమైక్యంగా నిలబడాలని [పధానమంత్రి ఉద్బోధించారు.

—:o:—

బీరుట్‌లో పి. ఎల్. ఓ కార్యాలయాల మూసివేత

బీరూట్, జూలై 15: పాలస్తీనా విమోచన సంస్థ బీరూట్‌లోని తమ కార్యాలయాలన్నింటిని మూసివేసినట్లు పి. ఎల్. ఓ. అధ్యక్షుడు యాసర్‌అరాఫత్ నిన్నప్రకటించారు.

నెలరోజుల బిడ్డకు కంతి ఆపరేషన్

నెల్లూరు, జూలై 15 : నెలరోజుల పసిగుడ్డు వెన్నెముక దిగువ భాగాన వాల్కగు అంగుళాల కంతిని జిల్లా [పభుత్వ ఆస్పత్రి ఒకటి శస్త్ర చికిత్సద్వారా తొలగించారు.

ఈ కంతి రాకుండా అడ్డుకోవడం వీలుకాక ఆ పసివాడికి విరోచనం కావడం లేదు.

నెలరోజుల పసిగుడ్డు వెన్నెముక వద్ద కంతికి శస్త్ర చికిత్సచేస్తే ప్రమాదం వస్తే [పమాదం ఉంటుందనీ అయినప్పటికీ ధైర్యంచేసి శస్త్ర చికిత్స చేసినట్లు డాక్టర్ సిగరి తెలియజేశారు. అయిన [పైవేటు డాక్టరుగా ప్రాక్టీసు చేస్తున్నారు.

ఆ పసివాడిప్పుడు కులాసాగానున్నాడు.

జెర్మెన్ కటర్

బట్టలకు పరకలు పడవు.

తామర, గజ్జి, తీట

తంతి తపాలశాఖ

విశాఖపట్నం టెలి కమ్యూనికేషన్ (వార్తు) ఏరియాకు

టెలిఫోన్ ఆపరేటర్లు కావలెను

ఈ [పాంతంలో ఈ క్రింద తెలిపిన విధంగా ఖాళీలను భర్తీచేయుటకు అర్హతగల వ్యక్తుల నుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఇంజినీరింగ్ డివిజన్ పేరు	ఖాళీలు ఇ.కు.	సె.కు	సె.తె	మా.సె	గత రిక్రూట్‌మెంటులో ఇతర కులములకు చెందిన చివరి అభ్యర్థికి లభించిన మార్కుల శాతం
విశాఖపట్నం [పోస్ట్]	10	2	1	1	79.60
విజయనగరం	11	3	1	1	77.80
కాకినాడ	11	2	1	1	78.80
ఏలూరు	23	5	1	4	83.80
మచిలీపట్నం	9	2	—	1	81.60

దరఖాస్తులను విశాఖపట్నం పోస్ట్ డివిజనుకుగాను, డివిజనల్ ఇంజినీర్, పోస్ట్, విశాఖపట్నం—530050 వారికి, విజయనగరం డివిజనుకుగాను, డివిజనల్ ఇంజినీర్, టెలికమ్యూనికేషన్స్, విజయనగరం—531205 వారికి, కాకినాడ డివిజనుకుగాను, డివిజనల్ ఇంజినీర్ టెలికమ్యూనికేషన్స్, కాకినాడ—533050 వారికి, ఏలూరుడివిజనుకుగాను, డివిజనల్ ఇంజినీర్, టెలికమ్యూనికేషన్స్, ఏలూరు, 534050 వారికి, మచిలీపట్నం డివిజనుకుగాను డివిజనల్ ఇంజినీర్, టెలికమ్యూనికేషన్స్, మచిలీపట్నం—521001 వారికి పంపవలెను.

ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీ పరిధిలో ఈ క్రింద యివ్వబడినది.

ఇంజినీరింగ్ డివిజన్ పేరు		ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి పరిధిలో గల ఇంజినీరింగ్ డివిజన్లు
విశాఖపట్నం పోస్ట్	—	విశాఖపట్నం
విజయనగరం	—	విశాఖపట్నం, శ్రీకాకుళం
కాకినాడ	—	కాకినాడ, రాజమండ్రి
ఏలూరు	—	ఏలూరు
మచిలీపట్నం	—	మచిలీపట్నం, విజయవాడ.

ఖాళీలు మార్పుకు లోబడియుండును.

జీతంస్కేలు : రు. 260—8—300—ఇబి—8—340—10—360—12—420—ఇబి—12—480— మరియు అనుమతించు అలవెన్సులు.

వయస్సు:— 1 జూలై 1980 నాటికి 18&23 సంవత్సరములు.

గరిష్ట వయో పరిమితి [1] షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి 5 సంవత్సరములు, [2] మాజీ సైనికులు వంటి కొన్ని యితర వర్గములవారికి, డిస్‌ప్లేస్డ్ పర్సన్స్‌కు అవసరమైన విధంగా సడలించబడును. టెలిఫోన్ ఆపరేటర్ల కేడరుకు రిక్రూట్‌మెంట్‌లో ఈ డిపార్టుమెంట్‌లో పనిచేస్తూ 3 సంవత్సరముల సర్వీసుగల వారికి గరిష్ట వయోపరిమితి 35 సంవత్సరములవరకు అనుమతించబడును.

విద్యార్హతలు : మెట్రిక్యులేషన్ లేదా సమాన అర్హతను ఒక గుర్తించిన యూనివర్సిటీ లేదా బోర్డునుంచి పొందియుండవలెను.

ముఖ్యఅర్హతలు : కనీసం 1.45 మీటర్ల ఎత్తుండి, మంచి శరీర పుష్టి వుండవలెను. కలర్ బ్లైండ్‌నెస్ వుండకూడదు. ఇంగ్లీషు, తెలుగు భాషలను ధారాళముగా మాట్లాడగలిగియుండవలెను..

ఎన్నిక : పై పరీక్షలో లభించిన మార్కులనుననుసరించి ఎన్నిక జరుగును పాల్గొన్న విద్యార్థులకు చూసిన మార్కులు కలుపబడును. జనరల్‌నాలెడ్జి—కం—ఇంటెలిజెన్సు టెస్టులు మరియు కొన్ని ముఖ్యఅర్హతలకుగాను అభిరుచి టెస్టులను ఉత్తీర్ణులు కావలెను

గమనిక : దరఖాస్తుదారుడు తన పేరును తాను దరఖాస్తుచేస్తున్న యూనిట్‌లో గల ఎంప్లాయ్‌మెంటు ఎక్స

గంటల పంచాంగం

శ్రీక్రోధనామ సం. ఆషాఢ శు. చవితి : 1980 వ సం. జూలై 16 బుధవారం బుధి శు చవితి : సా. 3.20, పూ. ఫ : 24 00 వర్జ్యం: సా. 2.06 మొదలు 3.25 వరకు

1980వ సం. జూలై 17 : గురువారం గురు శు పంచమి : సా. 5.25, పూర్వ : ఉ. 7.47, వర్జ్యం: సా. 3.50 మొదలు 5.38 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
1938 – 1972

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవరయాప్రియమును మనంబునకగుదాపొరులకు నవి సేయుకునికి
పరమార్థము పరోపకారమునకెల్లన్
[మహాభారతము]

శ్రీధాత్రినామ సం. ఆషాఢ శు. చవితి : బుధవారం

ఆగాషాహీ రాక

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ ఆగాషాహీ భారత దేశానికి విచ్చేసిన సందర్భంలో పాకిస్తానీ పత్రికలలో భారతదేశానికి వ్యతిరేకంగా విమర్శ కనిపిస్తోంది. అక్కడి పత్రికలు ఆ దేశం యొక్క ప్రభుత్వం చెప్పచేతలలో ఉండేవే కనుక భారత ప్రభుత్వం విమర్శని పట్టించుకోనక తప్పటం లేదని ఇక్కడి అధికారులు అంటున్నారు. భారత దేశం సరిహద్దు ప్రాంతాలలో ఎన్నో రకాల సమస్యలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. పాకిస్తాన్‌వైఖరి ఇంచుమించు ఎప్పుడూ భారత దేశానికి వ్యతిరేకంగానే ఉంటుంది. ఈశాన్య ప్రాంతంలో ఏర్పడిన సంక్షోభం కూడా భారతదేశానికి హానికరమయినదే. బంగ్లాదేశ్‌తో సాన్నిహిత్యం సులభంగా లేదు. కొంతకాలంగా చీనా పాకిస్తాన్‌కి చేరువగా ఉంటోంది. ఇది అధికంగా భారత దేశం రష్యాపట్ల చూపిస్తున్న స్నేహభావ ఫలితమే అనిపిస్తోంది. ఆగ్నేయ ఆసియాలో భారతదేశం విధానాలు ఎన్నో దేశాలవారికి రుచించటం లేదు. పాశ్చాత్య దేశాల విధానాల విషయంలో భారతదేశం నిర్మొహమాటంగానే వ్యవహరిస్తు ఉంటుంది. పశ్చిమ ఆసియా దేశాలకి నచ్చిన విధానాలని మాత్రం అనుసరించటం చాలాకష్టంగా ఉంటోంది. ఆఫ్ఘనిస్తాన్‌ని రష్యా సేనలు ఆక్రమించుకొనటం భారతదేశం యొక్క విదేశీ విధానానికి ఒక పరీక్షగా తయారయిందనవచ్చు. పశ్చిమ యూరపు, అమెరికా సంయుక్త రాష్ట్రాల చర్యలని ఖండించినట్లు రష్యా చర్యని ఈ దేశం వారు ఖండించలేకపోతున్నారు. పాకిస్తాన్ భారత ఉపఖండానికిదెందిన దేశమే అయినప్పటికి పశ్చిమ ఆసియా దేశాలకే ఎక్కువ సన్నిహితంగా ఉంటోంది. తక్కిన మహమ్మదీయ దేశాలవారికి అసంతృప్తి కలిగించటానికి వెనుకాడే భారతదేశం పాకిస్తాన్‌తో కయ్యానికి దిగటానికి కూడా వెనుదియ్యదు. ఈ వైఖరి వెనుక చారిత్రిక పరిణామల ప్రభావాలు ఎన్నో ఉంటాయి. పాకిస్తాన్‌తో ఘర్షణ పడటానికి వెనుదియ్యరు కనుక భారతదేశంలో అధికారంలో ఉన్నవారు యథార్థాలని గుర్తించి ఆ దేశంతో రాజీపడటానికి ప్రయత్నించవచ్చు. భారతదేశం నిజంగా తటస్థ విధానాన్ని అవలంభించి, పక్కదేశాలవారితో స్నేహంగా ఉండగలితే మంచి తప్ప చెడు జరగటానికి వీలు ఉండదు.

నాగార్జునసాగర-కుడికాలువ

భారతదేశంలో ప్రఖ్యాతి గాంచినది నాగార్జునసాగర్ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు మన ప్రథమ ప్రధాని శ్రీ. శ్రీ. జవహర్ లాల్ నెహ్రూ 1955 డిశంబరు 10వ తేదీన శంఖుస్థాపన చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో విలీనమై యున్న ఆంధ్ర, తెలంగాణా రెండు ప్రాంతాలకు రెండు మెయిన్ కాలువలు ఏర్పాటు చేశారు. ఆంధ్ర ప్రాంతమునకు వచ్చిన కాలువకు జవహర్ కాలువ అని నామకరణంచేశారు.

మన కుడి కాలువ సాగరు నుంచి ప్రారంభమయి మొదటి అంచనా ప్రకారము ప్రతి సెకండుకు 21000 వేల క్యూసెక్కుల నీటి పారుదలతో ప్రపంచంలోనే అతి పెద్ద నీటి పారుదల కాలువగా రూపొందించ బడినది. ఇది రెండు దశలలో ఈ కాలువ నిర్మాణము జరుగవలసి ఉన్నది. మొదటి దశలో 11 వేల క్యూసెక్కుల నీటితో 126 వ మైలు వరకు [ప్రకాశం జిల్లాలోని కురిచేడు దాకా] 11,75,000 యకరాల భూమి సాగుకి అనుపుగాను, రెండవ దశలో 21 వేల క్యూసెక్కుల నీటితో కాలువను 220 మైళ్ళ వరకు పొడిగించి సిమెంటు కాంక్రీటు లైనింగు చేసి ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు జిల్లాలోని, కావలి, ఉదయగిరి తాలూకాలకు కలిపి 20 లక్షల ఎకరాల సాగుకు ఉద్దేశింపబడినది. కాని ఆచరణలో ఇందుకు భిన్నంగా జరిగింది.

మొదటిదశ అంచనా ప్రకారం కాలువ త్రవ్వడం జరిగింది. కృష్ణ నది జలాలలో అంతర్రాష్ట్ర నదీ జలాల ట్రిబ్యూన్ల్ నిర్ణయం ప్రకారం మన రాష్ట్రానికి 800 శతకోటి ఘనపుటడుగుల నీరు లభిస్తుంది. ఇందులో నాగార్జునసాగర్ 264 ఘ. అ., అందులో సగం కుడి కాలువ వాటా 132 శతకోటి ఘనపుటడుగుల నీరు కేటాయించబడింది. పై లెక్కల ప్రకారము వచ్చవలసిన క్రీ.శ. 2000 సంవత్సరం వరకు మాత్రమే కృష్ణానదిలోని మిగులు నీరు మనం వాడుకొనవచ్చును. తర్వాత ఎగువనున్న మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో కృష్ణా నదిపై ప్రాజెక్టులు పూర్తి అయ్యి వాళ్ళ వాటాల నీటిని వారు పూర్తిగా వినియోగించుకుంటే, మనకు మన వాటా నీరు తప్ప మిగులు నీరు లభించదు.

పై అంచనాలను పరిశీలిస్తే రెండు దశలు అవసరము లేదు. ఈ ప్రాజెక్టు కొరకై ఉద్యమాలు నడిపిన కనిగిరి, కందుకూరు, పొదిలి తాలూకా ప్రజల ఆశలు అడియాసలైనట్లే. కృష్ణా పెన్నారు ప్రాజెక్టు అప్పటి ఉమ్మడి రాష్ట్రమంత్రి పుచ్చలపల్లి సుందరయ్య వారు తీవ్రంగా ప్రయత్నిస్తే పై తాలూకాల ప్రజలు దానిని వ్యతిరేకించి, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కావాలని కోరి, మన ఉద్యమానికి వారి చేయి కలిపారు. అటు కృష్ణ పెన్నారును వ్యతిరేకించి దానిని పోగొట్టుకొని, ఆశించిన ఎక్కువ నీరు లభిస్తుంది. ఆ లభించిన నీటిలో నెల్లూరు జిల్లాలోని కావలి, కనిగిరి తాలూకాలకు కూడా సాగరు జలాలు ప్రవహింప జేయవచ్చు. ఈ బృహత్ పథకద్వారా పై తాలూకాలకు శాశ్వత కరువు నివారణ చేయవచ్చు.

కొప్పు కొండకి 5 కిట్

నాగార్జున సాగరు పరిస్థితి ఈ రకంగా తయారయినందుకు అక్కడి ప్రజలు చాలా బాధ పడుచున్నారు.

ఈ తాలూకాల పరిస్థితి పరిశీలిస్తే ఇవన్నీ శాశ్వత దుర్భిక్ష ప్రాంతాలు. వీటిని బాగు చేయడానికి భగవంతుని వల్ల కూడా కాదు. నిత్యము కరువు కాటకాలకు గురై కనిపం త్రాగడానికి నీరు కూడా కొన్ని ప్రదేశాలలో లభించక పశువులు పోవడం జరుగుతుంటుంది. ఇక్కడ లభించే నీరు విపరీతమైన "ఫ్లోరిన్" కలిగియున్నది. ఈ నీరు త్రాగినందున పడుచుల బిగుసుకు పోవడం, పండ్ల జబ్బులు, కీళ్ళ వాపులు మొదలగునవి సంభవిస్తున్నవి. ఇక్కడి ప్రజలలో ఎక్కువ మంది విమానాన్ని చూడాలంటే మంచం పీద పడుకొని చూడవలసిందే!

ఇక పరిస్థితి కూడా ఇంతే. ఈ తీవ్ర పరిస్థితి నుండి ఈ ప్రజలు బయట పడాలంటే సాగరు జలాలు ఈ ప్రాంతాలకు చుట్టించడం తప్ప మరొక మార్గం లేదు.

గోదావరి నదీ జలాలను కృష్ణానదికి మళ్ళించి, పురవింతల వద్ద రిజర్వాయరు ఏర్పాటు చేయడం, తద్వారాలభించే నీటిని కుడి కాలువ ద్వారా ఈ పై ప్రాంతాలకు అందించవచ్చు. కుడి కాలువ ప్రవహించే ప్రాంతాలలో నున్న హోవుదురులై గుండ్లకమ్మ మీదుగా, పడుల పై పెద్ద పెద్ద రిజర్వాయర్లు నిర్మించిన పోయాలు. ఏదను కాలువ మీదిరి, ఒక పైపైపరు కాలువకి అంత భూములను పూర్తిగా మాగాణిగాను లేక మెట్ట గానో ఏర్పాటు చేసి ఉన్నట్లయితే ఈ లోపం జరిగి వుండేదికాదు. అనధికారంగా సాగు చెయబడిన మాగాణీలకు ఆ యకట్టుగా నిర్ణయించిన మరూరు 1 లక్ష 41 వేల ఎకరాలకు నీరు లభించకుండా పోయింది.

ఇక పూట నీరు సంగతి అలోచిస్తే కొంత నీరు భూమిలోకి యింకి, మరి కొంత ఎండకు అవిరై వృధాగా పోతున్నది. ఆ విధంగా పోయే నీరు మొదట 6 శాతం పుంటుందని అంచనా చేశారు. కాని అది ఆచరణలో తేలిందేమంటే కాలువలో ప్రతి లక్ష చదరపు అడుగుల తడి ప్రదేశము నుండి 1.9క్యూసెక్కుల నీరు పూటక్రింద పోతుంది. కొంచెం ఇంచుమించు అన్ని కాలువలలో కూడా ఇదే పరిమాణంలో నీరు పూటక్రింద ఉంటుంది. ఈ మధ్యనే మన ప్రభుత్వము పూట క్రింద పోయే నీరు మొత్తము 40 శాతం ఉంటుందని శాసన సభలో తెలియజేసింది. ఈ అంచనాలను బట్టి మెయిన్ కెనాల్‌లో 0/0 నుంచి 86/0 వరకు 1670 క్యూసెక్కుల పూట నీరు 126/0 వరకు 249 క్యూసెక్కుల నీరు మొత్తం 1919 క్యూసెక్కుల నీరు వృధాగా పోతున్నట్లు తేలింది.

86/0 మైలు నీరియా దాదాపు ప్రకాశంజిల్లాలోని యర్రగొండపాలెం, కురిచేడు, దరిశి, అద్దంకి, ఒంగోలు తాలూకాలలో ఉన్నది. ఈ ఏరియాలో 3.79 లక్షల ఎకరాల ఆయకట్టు 3401 క్యూసెక్కుల నీరు కావలసి యున్నది. కాని ఆచరణలో అంత నీరు లభ్యమయ్యే అవకాశాలు లేవు.

గనుక శాశ్వత దుర్భిక్ష ప్రాంతమైన ప్రకాశం జిల్లాకు సరిపడ నీరు లభ్యమవడానికి కుడి కాలువ తవ్వకుండా పూర్తిగా లైనింగు చేయాలి. అంతకు మించి మరొక గత్యంతరం లేదు. లైనింగు చేసి తద్వారా లభించే నీటిని పై తాలూకాలకు అందించుటకు వీలౌతుంది. కాని 1 నుండి 14 బ్రాంచులలో నీరు వాడకము తగ్గించి లోగా సాగు చేసిన ఆయకట్టుకు నీటి కొరత ఏర్పరచటం సంచిది కాదు.

— హనుమయ్య.

లేఖలు

దేవాలయ భూముల దైన్యస్థితి

ఆర్యా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కడు దీనావస్థలో నున్న ఆలయములను, పరిపాలనా తీరు తెన్నులను గురించి నిష్పక్షికులను పంపి ఆలయములను వృద్ధి చెందునటుం తోడ్పడగలరని ఆశతో యీ లేఖ రూపేణా మనవి చేసుకుంటున్నాను. ఆర్థికముగా మొనకబడిన ఆలయములకే హెచ్చు ప్రాముఖ్యత నిచ్చి, ధర్మము— న్యాయ సమ్మతము. ఎక్జిక్యూటివ్ అధికారులు ఆలయముల అభివృద్ధికే నియమింపబడిరను అభిప్రాయము వెలవరి పోతున్నారు. [కొందరు మాత్రమే]

రాయప్రోలు లక్ష్మణమూర్తి, శక్రటరీ, శ్రీ కోదండరామ భక్త సమాజం, రావిమెట్ల పోస్టు వయా నిడదవోలు [ప. గో.] 534305

కోరిక

ఆర్యా, నూజివీడు తాలూకా గోపవరం గ్రామం 6000 జనాభా కలిగిఉన్నది. నూజివీడు నుండి ఏలూరుకు ఆర్. టి. సి. బస్సు సౌకర్యం కలదు. ఏలూరు నుండి విజయవాడ, గోపవరం మీదుగా 3 సంవత్సరముల నుండి ఆర్. టి. సి. బస్సు వేస్తానని యింత వరకు వేయలేదు. గోపవరం ప్రయాణికులు ఏలూరు వెళ్లి ఏలూరు, విజయవాడ ఆగకుండా వెళ్లవచ్చునాలని. అదనంగా ఎక్కువ వార్జీలు పెట్టవలసి వస్తూ ఉన్నది. సదరు రూటు ప్రయాణికులు వెంటనే అమలుపరచి విజయవాడకు డైరెక్టుగా ఒక బస్సు నడిపించే ఏర్పాటు చేయ కోర్తాను.

వంకదారు వీరవెంకటేశ్వరరావు, గోపవరం—521205.

ఫలితాలు–కోరికలు

మహాశయా! దేశములో 15 ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలు కలవు. దీనిలో ప్రవేశమునకు ప్రతి రాష్ట్రమునకు జనాభా ప్రాతిపదికపై ప్రత్యేక సీట్లు కేటాయింపు కలదు. ఆంధ్ర ప్రదేశ్ అభ్యర్థులకు వీనిలో సుమారు 125 సీట్లు కలవు. ఈ వివిధ కళాశాలలో ప్రవేశ దరఖాస్తులు అందేయవలసిన గడువు తేదీలు జూన్ 24 నుండి జులై 7 వ తారీఖు వరకు నిర్ణయింపబడినది.

ఈ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు వారు గణనీయమైన కృషి చేసినప్పటికీ పరీక్ష ఫలితములు జులై మొదటి వారము మధ్యలో కంటే ముందుగా ప్రకటించుట సాధ్యము కాదని తెలియచున్నది.

ఫలితములు ప్రకటించిన తరువాత మార్కులను వివిధ కాలేజీలకు చేరుటకు కనీసము వారము రోజుల పట్టును. చేసిన తరువాత దరఖాస్తు నింపి అయా కాలేజీలకు చేరునట్లు పంపుటకు వారికి 3 లేక 4 రోజులు పట్టును.

ఇట్టి పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యా మాత్యులు గాని, శాఖాధికారి గాని, ఈ కాలేజీలు గల వివిధ రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖామాత్యులతో గాని, విద్యా శాఖాధికారులతో గాని సంప్రదించి దరఖాస్తులు చేరవలసిన గడువు తేదీ కనీసము ఆంధ్రా సీట్లకు మాత్రమైనను జులై 15 వ తేదీగా నిర్ణయించునట్లు చేయవలసి యుండును.

అట్లు చేయనిచో అర్హులైన ప్రతిభావంతులైన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఈ సంవత్సరము ఈ కాలేజీలలో ప్రవేశార్హతను కోల్పోవుట, ఆ సీట్లు ఇతర రాష్ట్ర అభ్యర్థులతో పోవుట జరుగును.

ఇంటర్‌మీడియట్ బోర్డు వారు ఇంకను కృషి చేసి ఫలితములు వేగముగా ప్రకటించుట, మార్కుల జాబితాలను సత్వరముగా విడుదల చేయుట చేయవలసియుండును. అంతే గాక వ్యక్తిగతముగా మార్కుల జాబితాలు కోరు వారికి, నిర్ణయించిన రుసుము వసూలు చేసి హైదరాబాదులోనివారి ఆఫీసులో వానిని విడుదల చేయవలసి యుండును.

—కలవగుంట నాగరాజశేఖర్, తండ్రి. డి.హెచ్. వి. నరసింహారావు, అర్థిక—రాజకీయ శాఖాధిపతి, అక్కినేని నాగేశ్వరరావు కాలేజి, గుడివాడ

నిరుద్యోగ భృతి

ఆర్యా, నేటి మన ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగ సమస్య తీవ్రమైన సమస్యగా రూపొందినది. ఏ దేశ పురోభివృద్ధి చెందినను ఆ దేశంలో నిరుద్యోగుల సమస్యల మీద బట్టి తెలుస్తుంది. నేడు మన దేశములో నిరుద్యోగ పత్తిడి రోజు రోజుకి పెరిగి పోతూ వున్నది. ఎందరో నిరుద్యోగులైన యువకులు విరక్త, నిస్పృహలతో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలలో రిజిస్ట్రేషన్ చేసి సంవత్సరాల తరబడి వుంటున్నారు. ముఖ్యముగా ఇలాంటి వారికి ఉపాధి వ్యవస్థాపనతో నిరుద్యోగ భృతిని ఇవ్వటం మన ప్రభుత్వం యొక్క ప్రాథమిక కర్తవ్యము. ఎంతో కాలమునుండి ఆసంఖ్యాకులు నిరుద్యోగ భృతి గురించి ప్రభుత్వానికి విన్నవించుకొంటున్నా, పెడచెవిన పెడుతున్నారు. ప్రభుత్వం ఏటా అభివృద్ధి కార్యక్రమములకు వెచ్చించే కోట్లాది ధనంలో నిరుద్యోగ భృతి క్రింద అయ్యే వ్యయము అతి స్వల్పం మాత్రమే. మన పొరుగు రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, కేరళలో నిరుద్యోగ భృతి ప్రవేశపెట్టి వర్తింపజేయబడినవి. మన ప్రభుత్వం కూడా నిరుద్యోగ భృతి ఇచ్చి నిరుద్యోగుల ఆదరణ పొందగల్గుతారని ఆశిస్తున్నాను.

—పుప్పాల సత్యనారాయణ, బి. ఏ. బి. మురళీధర పత్రికర్త కుమారాడు, రెవిన్యూ డిపార్ట్‌మెంట్, వెలుకపల్లి [గుంటూరు] 522309

వార్తాకదంబం

అన్నారెడ్డి పాలెం రైతు ప్రతిభ

వెంకటగిరి, జులై 15 : నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, అన్నారెడ్డిపాలెం గ్రామ రైతు శ్రీ తాతా శ్రీనివాసులు జిల్లాస్థాయిలో వ్యవసాయ శాఖ వారు నిర్వహించిన పోటీలలో 1978—79సంవత్సరములో సి—9672 వరి రకం పంట వండింది. తద్వారా 7605 కిలోల దిగుబడిని సాధించి ప్రథమ బహుమతి పొందారని తెలియచ్చింది. వారికి చేతి స్ప్రేయరు బహుమతిగా యిచ్చారు.

వీడ్కోలు సభ

పీలేరు, జులై 15 : పీలేరు ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. డిపో మేనేజరు శ్రీ టి. వి. సుబ్బారెడ్డి తిరుపతి డిపోకు బదిలీ అయిన సందర్భమున వీడ్కోలు సభ జరిగినది కొత్తగా వచ్చిన డిపో మేనేజరు శ్రీ కె. పెద్దన్నగారు స్వాగతము డి. ఎం. గారి కార్యాలయము వద్ద జరిగినది.

సభకు ముఖ్య అతిథిగా కొత్త పి. ఎం. శ్రీ కె. పెద్దన్న హాజరై శ్రీ టి. వి. సుబ్బారెడ్డి చేసిన సేవలను గురించి వివరించారు. కార్మికులు, సూపర్‌వైజర్లు, యూనియన్ నాయకులు, ఆర్. టి. సి. సిబ్బంది శ్రీ సుబ్బారెడ్డిని గూర్చి వారు డిపో అభివృద్ధికి పాటుపడిన విధానాలను, కృషిని గురించి ప్రస్తుతించిరి.

శ్రీ సుబ్బయ్యగారు తుది పలుకులతో సభ జయప్రదంగా ముగిసినది.

శ్రీ తులసీ రామాయణ కావ్యావిష్కరణోత్సవం

తణుకు, జులై 15 : తణుకు పరిషత్ హైస్కూలు శ్రీ ప్రజ్ఞానందస్వాములవారి అధ్యక్షతన శ్రీ తుంబీదాసు విరచిత రామచరిత మానస రామాయణ కావ్య ఆంధ్రానువాద కావ్యమును శ్రీ ముళ్ళపూడి పారిభాషేంద్ర ప్రసాద్‌ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ చామర్తి నీతారామయ్య స్వాగతం చెప్పారు. అధ్యక్షుడు శ్రీ స్వామీజీ తమ ప్రసంగములో అనువాద కర్త శ్రీ వేదూరి వెంకట సోమేశ్వర కృష్ణమూర్తిని విశ్లేషించి శ్లాఘించారు.

శ్రీ తులసీదాసు రామచరిత మానస హిందీ కావ్యాన్ని శ్రీ కృష్ణమూర్తి సులభ శైలిలో వ్రాసినందుకు అభినందించారు.

అనంతరం శ్రీ హరిశ్చంద్రప్రసాద్ మంగళ వాయిద్యముల మధ్యన కావ్యాన్ని ఆవిష్కరించి గ్రంథ కర్తను చందన తాంబూలములతో సూత్రవస్త్రములతో దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. పంతరం హెడ్మాష్టరు శ్రీ సీతారామయ్య గ్రంథకర్తను దుశ్శాలువ కప్పి ఉపాధ్యాయుల తరపున సత్కరించారు.

అనంతరం ఉన్నాస భాస్కరి శ్రీ చిలుకూరి వీరభద్రశాస్త్రి గ్రంథకర్తను అభినందిస్తూ ప్రారంభోపన్యాసం చేశారు. హెడ్మాష్టరు శ్రీ అయ్యగారి సూర్యనారాయణ మూర్తి గ్రంథకర్తను అభినందించారు.

బుడమగుంట యువజన సంఘం

వెంకటగిరి, జులై 15 : నెల్లూరు జిల్లా, కావలి తాలూకా బుడమగుంట గ్రామ సర్వోదయ యువజన సంఘమునకు యీ క్రింది కార్యవర్గము ఎన్నుకోబడింది. అధ్యక్షులు : శ్రీ కూరపాటి శ్రీనివాసప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షులు : శ్రీ పి. వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి : శ్రీ ఏలూరు వెంకారెడ్డి, సంయుక్త కార్యదర్శి : శ్రీ రేబాల వెంకటేశ్వరరెడ్డి, కోశాధిపతి : శ్రీ కె. శ్రీనివాసులరెడ్డి.

షిండి మహాత్మ్యము గ్రంథావిష్కరణ

గుంటూరు, జులై 15 : గుంటూరు పండరీపురములోని శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయంలో షిండి మహాత్మ్యము గ్రంథావిష్కరణ సభ జరిగింది. శ్రీ పులిపాక చంద్రశేఖరరావు అధ్యక్షత వహించారు. శ్రీ దైతా కృష్ణబాయి బృందంవారి భజన అనంతరం శ్రీ ఆప్పంరాజు సత్యనారాయణరావు ముఖ్య అతిథులను గౌరవించుము చేస్తూ స్వాగతం పలికారు. శ్రీ ఏ. మోహనరావు సభా ప్రారంభం గావించారు. శ్రీ వి. వెంకటేశ్వరులు గ్రంథావిష్కరణం చేశారు. గ్రంథ రచయిత శ్రీ బ్రహ్మజీరావు షింతే శ్రీ సాయిబాబా బాల్య చరిత్రను వివరించారు. శ్రీ వెంకటేశ్వర్లు బ్రహ్మజీరావును సూనాన వస్త్రములతో సత్కరించారు. సర్వశ్రీ అనిల్ కుమార్, బి. వెంకటేశ్వరరావు, అన్నంరాజు సత్యనారాయణరావు, డా. కె. రాంకుమార్ పుస్తకమునందలి ముఖ్యాంశములను, బాబాగారి మహాత్మ్యముల గూర్చి ఉపన్యసించారు. శ్రీ సాయినాథుని ఉపదేశములను పాటించి ప్రజలు ధన్యత నొందవలెనని అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు. శ్రీ షింతే వందన సమర్పణ గావించారు. [స్వ. వి.]

డా॥ శివరామకృష్ణారావుకు వీడ్కోలు

గుడివాడ, జులై 15 : స్థానిక ప్రభుత్వ క్షయ్ రోగ నివారణకేంద్రంలో మెడికల్ ఆఫీసరుగా వున్న డా. పి. శివరామకృష్ణారావు విజయవాడ పురపాలక ఆరోగ్య అధికారిగా బదిలీ అయిన సందర్భంగా, ఆ కేంద్రం సిబ్బంది ఏర్పాటుచేసిన ఒక సభలో డా. శివరామకృష్ణారావుకు ఘనంగా వీడ్కోలు యిచ్చారు.

సభకు అధ్యక్షత వహించిన కృష్ణా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. డి. భాస్కరరావు ప్రసంగిస్తూ, శివరామకృష్ణయ్య సేవలను ప్రశంసించారు.

డా. గురురాజు ప్రభుత్వ హోమియోపతి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. కుటంబురావు, మునిసిపల్ హెల్త్ ఆఫీసరు డా. ఎం. నాగేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసరు డా. చన్నమల్లప్ప, ఫిజియోథెరపిస్టు శ్రీ కె. వెంకటరత్నం ప్రభృతులు డా. శివరామకృష్ణారావు సేవలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

డా. శివరామకృష్ణారావు తమకు జరిగిన గౌరవానికి తనిచారిలిన సమాధానమిచ్చారు. శ్రీ పై. కామశాస్త్రి వందన సమర్పణ చేశారు. [స్వ. వి.]

అగ్నిబాధితులకు సహాయం

ఎమ్.ఎల్.ఏ. విజ్ఞప్తి

గుంటూరు, జులై 15 : గుంటూరులోని నల్లచెరువులో ఆదివారంనాడు జరిగిన అగ్నిప్రమాదంలో 200 కుటుంబాలు నిరాశ్రయులైనారని, వరునగా మూడు వాలుగు సంవత్సరాల నుంచి ఆ ప్రాంతం పరదేశులకు, తుపానుకు, అగ్నిప్రమాదాలకు గురవుతున్నదని, ఆ ప్రాంతం వీలలకు ఆర్థికశక్తి ఏమీ లేదని, అందుచేత రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అగ్నిబాధితులకు రూ. 400ల వంతున సహాయాన్ని అందజేసి, గృహనిర్మాణ సంస్థ పరంగా శాశ్వత గృహ నిర్మాణ పథకం చేపట్టాలని కోరుతూ ముఖ్యమంత్రికి రాష్ట్ర శాసనసభ్యుడు శ్రీ లింగంశెట్టి ఈశ్వరరావు విజ్ఞప్తి పంపారు.

గుంటూరు ఈస్టులయన్స్ క్లబ్ కొత్త కార్యవర్గం

గుంటూరు, జులై 15: 1980—81 సంవత్సరమునకు గుంటూరు ఈస్ట్ లయన్స్ క్లబ్‌కు ఎన్నుకోబడిన కొత్త కార్యవర్గం బుధవారం రాత్రి శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన ఉత్సవంలోపదవీ ప్రమాణ స్వీకారంచేశారు. 1979—80కి 324సి డిస్ట్రిక్ట్ గవర్నరు శ్రీ ఎస్. తిరుపతిరాజు అధ్యక్షత్యంలో జరిగిన ఈఉత్సవంలో పలువురు వక్తలు, మారుతున్న సామాజిక పరిస్థితుల దృష్ట్యా సేవా సంస్థలు వహించవలసిన ఇతోధిక బాధ్యతలు గురించి వివరించారు.

క్లబ్ అధ్యక్షునిగా శ్రీ కోట రామచంద్రరావు, కార్యదర్శిగా శ్రీ టి. ఆర్. వి. ప్రసాద్, కోశాధికారిగా శ్రీ జి. ప్రసాదరావు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం లయన్స్ మహిళా విభాగంకు ప్రారంభోత్సవం జరిగింది.

వివాహం

బాపట్ల జులై 15 : స్థానిక వణిక్ సమాజము శ్రీ మలిశెట్టి భావనారాయణ కొమ్మోపుత్రుడు చిరంజీవి శ్రీ రామచంద్రమూర్తి, గుంటూరు వాస్తవ్యులు శ్రీ పత్తి సూర్యనారాయణ కనిష్ఠ పుత్రిక చి. సౌ. హేమలతకు వివాహం జరిగింది. పలువురు బంధు మిత్రులు, అధికార, అనధికార ప్రముఖులు హాజరై ఎదూపరులను ఆశీర్వదించారు.

అరణ్యకాండ

యామిజాలపద్మనాభస్వామి

59వ సర్గ

న హితే పరితప్యామి
త్యక్త్వా యద్యనివైదిలం
క్రుద్ధాయా పరుషంత్రోక్తత్వా
స్త్రియా చత్య విపాగత: 23

సామాన్యంగా స్త్రీ తొందరపాటు మనిషి. అందునా కోపం వచ్చినప్పుడు అనరాని మాటలు అనేస్తుంది. ఆ సమయంలో నువ్వు అవేవీ విడిచి నా కోసం రావడం అసలేమీ నేను పరితపించలేను. పంతోషించలేను.

సర్వథా త్వనపేతంతే
సీతయా యత్ప్రభాషితః
క్రోధస్య వశ మాపన్నః
నా కరో త్కాననం మమ 24

"నువ్వు ఏమి చెప్పినా చేసినది మాత్రం తప్పే. జానకి ఏదో అన్నదని కోపించి నువ్వు చేసిన పని ఏమిటో ఆలోచించావా? నా కానందం పాటించలేదు ఏ పరిస్థితిలోను సీతను విడిచి రావద్దన్నాను. ఇప్పుడు నువ్వు ఏమి చేసినట్టు?"

(సశేషం)

చిత్రఫలం

16-7-1980 బుధవారం

ఆ సం 1902 ఆషాఢం—25

* మేషం:— కొన్ని విషయాలలో పనులు త్వరగా పనిచేయవలసిన సంధర్భము లుండగలవు. ఆరోగ్య లోపం లేదు. ద్రవ్యాదాయానికి అనుకూల దినం. క్రీడారంగంలో అనుభవం గలవారికి మేలైన దినం.
* వృషభం:— ఉద్యోగ వృత్తులందు ప్రతికూలముగుండి. మీ తాలూకు విలువగల వస్తువులు పోయే అవకాశముంది. ఉత్తరాదిన మూలాన గ్రహించిన విషయాలను గూర్చి ప్రయాణం చేయవలసి వస్తుంది.
* మిథునం:— పోయిన వస్తువులు దొరుకుట, రావలసిన బాకీలు వసూలు కావటం చాలమందికి, వీదో విధంగా ఉద్యోగాలు కలిసి రావటం, దినఫలం. ఆరోగ్య లోపం లేదు.
* కర్కాటకం:— ఇటీవల మీ ఆరోగ్యములో లోపం కనిపించటం, గమనించగలరు. జాగ్రత్తగా ఉండదగిన దినం. ఎక్కువ మీరిన వారు రక్తపు పోటుచే బాధ పడగలరు. జాగ్రత్త పడాలి కదా!
* సింహం:— ప్రశాంతత చిక్కుతుంది. సర్వకార్యానుకూలత గల దినం. కృషిచేయండి. ఉద్యోగ వృత్తులందు అనుకూలత చేకూరుతుంది. విద్యార్థులలో మీరు అనుకూలత గల దినం.
* కన్య:— క్రీడారంగంలో విద్యారంగంలో, వ్యాపారంగంలో చాలమందికి చాలా అనుకూలత, అభివృద్ధి చెప్పదగిన దినం ఆరోగ్య లోపం లేదు గాన, కృషి చేసి కార్య సాధన చేసికోండి. మతిమరుపు వలన పనులు పోవచ్చు.
* తులా:— వ్యాపారం బాగా సాగుతుంది. పెద్దల ఆదరం, అభిమానం, ప్రత్యేకయోగం గల దినం. ప్రయత్నించి పదలిన విషయాలలో మేలు సమకూడే దినం
* వృశ్చికం:— ఆరోగ్య లోపం లేదు కృషి చేయండి. మనోభీష్టం నెరవేరే అవకాశమున్నది. వ్యవహారం, అనుకూలంగా పరిష్కారం పుతుంది.
* ధనుస్సు:—వ్యాపారంలో గాని, వృత్తి లో గాని ఉద్యోగంలో గాని, ఏ మాత్రం అల్పమత్తత చూపరాదు. అధికారుల వలన గాని పెద్దల వలన గాని జరుగదగిన పనులుచక్కగా నెరవేరగలవు.
* మకరం:— లాభదాయకమైన దినం ఉద్యోగవృత్తులలో అనుకూలత కనిపిస్తుంది చాలమందికి నూతనోద్యోగ ప్రాప్తికి అవకాశం లభించే అవకాశాలున్నాయి ఆరోగ్యలోపం లేదు.
* కుంభం:— భారీ వ్యాపారస్తులు గాని చిత్ర నిర్మాతలుగాని, గాయకులు గాని, నాటక రంగానుభవం గల వారు గాని, ఎంత కృషి చేస్తే అంత అనుకూలం కృషి చేయండ
* మీనం:— నగలు కొంటారు నూతన వస్త్ర సేకరణము, వస్తు సేకరణకు అనుకూలదినం. దైవానుగ్రహం వలన, గ్రహానుకూలత వలన వ్యాపారం, ఉద్యోగం, వృత్తి పాలు సంతోషదాయకంగా నెరవేరగలవు. ఆరోగ్య లోపం లేదు

విద్వాన్ కె. 'టనత్యారంగయ్యశాస్త్రి

ఇన్‌స్పెక్టర్ గరుడ * బొమ్మలు:ప్రదీప్‌పాత్రో * చంపే బీమలు

భారత సదుద్దేశాలకు పాక్ ధోరణి అనుగుణం కాగలదు

షాహి పర్యటన సందర్భంలో ఢిల్లీ ఆశాభావం

న్యూఢిల్లీ, జూలై 15 : పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ ఆగాషాహి మన ఇబ్బుక్ దామున్న సందర్భంగా, భారత్, పాక్‌పట్ల తాను సదుద్దేశ్యాలతో కూడిన వైఖరికి అనుకూలమైన వైఖరిని పాకిస్తాన్ కూడా తన పట్ల ప్రదర్శించగలదని ఆశాభావాన్ని భారత్ వ్యక్తం చేసింది.

విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతో శ్రీ షాహి రెండుదఫాల అధికార సంభాషణలు జరుపుతారు. అందులో మొదటి దఫా సంభాషణలు నేడు ఇస్లామాబాద్ నుంచి వచ్చిన కొద్ది సేపటి తర్వాత సమావేశం అవుతారు. శ్రీ షాహి, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కూడా నేడు వెళ్ళి కలుసుకోగలరని భావించబడుతున్నది.

పాకిస్తాన్ మంత్రితో జరిపే చర్చలలో అంశాలను ఖరారుగా నిర్ణయించుకోవడానికి శ్రీ నరసింహారావు గారు అధ్యక్షతన నిన్న జరిగిన సమావేశానికి విదేశాంగ మంత్రి శ్రీ నరసింహారావు, విదేశాంగ కార్యదర్శి శ్రీ ఆర్. డి. సాథే మరి కొందరు సీనియర్ అధికారులు హాజరైనారు.

శ్రీ షాహితో చర్చలు పరస్పర అవగాహనకు ఇతోధికి ద్విపాక్షిక సహకారం ఏర్పాటుకూ, శాంతి పరి రక్షణకు దోహదం చేయగలవని, భారత్ ఆశిస్తున్నది. ప్రాంత దేశాల మధ్య పరస్పర విశ్వాసం ఏర్పడే అనుకూల పరిస్థితికి కూడా యీ చర్చలు దోహదకారిగా ఉండగలవని భారత్ ఆశిస్తున్నదని, విశ్లేషకులతో విదేశీ వ్యవహారాల మంత్రిత్వం ప్రతినిధులు కొందరు చెప్పారు.

అయితే పాకిస్తాన్ పత్రికలలో భారత్ వ్యతిరేక ప్రచారం గురించి అడిగిన ప్రశ్నకు ఆ ప్రతినిధి జవాబిస్తూ పాకిస్తానీ పత్రికలు వ్యవహరించే పరిస్థితులను సర్దుబాటుకొనే పక్షంలో, సరిగా శ్రీ ఆగాషాహి పర్యటనకు ముందుగా, ఆటువంటి వ్రాతలు పాక్ పత్రికలలో వెలువడినందుకు భారతకు విస్మయం కలిగింది అని, అన్నారు.

పరస్పర అవగాహన, విశ్వాసాలను పెంపొందించటకు భారత్ ప్రయత్నం చేస్తున్న యీ తరుణంలో, పాక్ పత్రికలలో అటువంటి వ్రాతలు వెలువడటం జరిగినందుకు చింతిస్తున్నాము'' అన్నారు.

శ్రీ షాహి నాయకత్వం వహించే పాకిస్తానీ ప్రతినిధి వర్గంలో, పాక్ విదేశాంగ కార్యాలయ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. షెనవాజ్, ఇస్లామాబాద్ రాయబారి శ్రీ అబ్దుల్ సత్తార్, ఉపఖండ వ్యవహారాల డైరెక్టర్ జనరల్ శ్రీ ముజాహిద్ హుస్సేన్, పాక్ విదేశాంగ కార్యాలయంలో భారత్ వ్యవహారాలకు సంబంధించిన అధికారి [డెస్క్ ఆఫీసర్] కాజీహుమాయూన్ ఉంటారు.

అధికార సంభాషణలకు శ్రీ నరసింహారావు నాయకత్వంలోని భారత్ పక్షంలో, శ్రీ ఆర్. పి. సాథే, విదేశాంగ మంత్రిత్వంలో కార్యదర్శి శ్రీ వికెగన్ సాల్వేన్, ఇస్లామాబాద్‌లో భారత్ రాయబారి శ్రీ నటవర్‌సింగ్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వంలోని సంయుక్త కార్యదర్శులు శ్రీ ఎ. ఎల్. దేవ్, శ్రీ జె. ఎన్. దీక్షిత్, శ్రీ పి. జోషీ, పుంటారు.

ఉభయ దేశాల మధ్య సరిహద్దు ప్రశాంతి, శాంతి చేకూయుటకూ ఉండాలనీ, భారత్ ఎన్నడూ పాక్‌కు బెడద కల్గించే వైఖరి అవలంభించిందనీ, పాక్ భద్రత అవసరాలకు భారత్ పెడమొగం పెట్టి ఉపేక్షించడం అనేది లేదనీ, ఇరుపక్షాలు భారత ప్రభుత్వం తన చిత్త శుద్ధిలో కూడిన ఉద్దేశాలను, విశ్వాస వ్యయములనూ, తెలియపరచి ఉన్న విషయం యీ ప్రతినిధి యీ సందర్భంలో గుర్తుకు తెచ్చారు.

''భారత్ యీ సదుద్దేశ్య పూరిత వైఖరికి పాక్ అనుగుణమైన వైఖరిని అవలంభించగలదనీ, ఇందుకు సంబంధించిన అంతరూ యీ విషయం గురించగలదనీ, భారత్ ప్రభుత్వం ఆశాభావం అని ఆ ప్రతినిధి అన్నారు.

రెండు దేశాల మధ్యనూ ఉన్నత స్థాయిలో జరుపబడుతూ వచ్చిన సంభాషణల కొనసాగింపు నాడు శ్రీ ఆగాషాహి పర్యటన [illegible] విదేశాంగ కార్యదర్శి శ్రీ జగత్‌సింగ్ మెహతా నేడు వెళ్ళి కలుసుకోగలరని భావించబడుతున్నది.

పాకిస్తాన్ మంత్రితో జరిపే చర్చలలో అంశాలను ఖరారుగా నిర్ణయించుకోవడానికి శ్రీ నరసింహారావు గారి అధ్యక్షతన నిన్న జరిగిన సమావేశానికి విదేశాంగ మంత్రి శ్రీ నరసింహారావు, విదేశాంగ కార్యదర్శి శ్రీ ఆర్. డి. సాథే మరి కొందరు సీనియర్ అధికారులు హాజరైనారు.

రాజకీయ సంబంధంగానేగాక, ఆర్థిక, సాంఘిక రంగాల్లో సహకారం మున్నగు అంశాలలో ద్విపాక్షిక సంబంధాలలోనూ, మామూలు స్థాయి సంబంధాలు పునరుద్ధరణకు వీలు కల్గించే సీమ్లా ఒప్పందం ప్రకారం పాకిస్తాన్‌లో మామూలు సంబంధాల ఏర్పాటుకు కృషి నిర్వహించబడడాలన్నది భారత ప్రభుత్వ మౌలిక వైఖరిగా ఉన్నది.

మద్రాసు - హౌరా మెయిలుబండిఢీకొని యువకుని మృతి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

రాజమండ్రి, జూలై 15 : నిడిక్కడు విశ్వేశ్వరస్వామి ఆలయం సమీపాన 32 సంవత్సరాల యువకుడు గోదావరిలో స్నానం చేస్తే రైలు బాట దాటుతూ వుండగా మద్రాసు—హౌరా మెయిలు అతనిమీదుగా పోవటంతో రెండు కాళ్ళూ విరిగి పోయి ఆస్పత్రిలో చేర్చిన అనంతరం మృతి చెందాడు.

ఏలూరు, జూలై 15 : ఇచ్చాపురం నుమీదగా తోని గుండుగొలను గ్రామంలో ఒక మనిషి [illegible] ఆమె మనుమరాలు గత [illegible] మృతి చెందింది. [illegible] పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ వి. నాగభూషణం దర్యాప్తు చేస్తున్నారు. [స్వ.వి.]

శ్రీ వి. సి. శుక్లా విశ్వాసం

సరసమైన దరలకు ప్రజలకు అవసరవస్తువుల సప్లయి

రాయపూర్, జూలై 15: కొద్ది నెలల్లో వివిధ వస్తువుల ధరలను అదుపులో ఉంచి వినియోగదారులకు సరసమయిన ధరలకు సప్లయి చేయగలమన్న విశ్వాసాన్ని సివిల్ సప్లయిల శాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా వ్యక్తపరచారు.

ప్రజలకు అవసరమయిన వస్తువులు సప్లయి చేసే ప్రభుత్వ పరిధిని యంత్రాంగాన్ని జిల్లా ప్రభుత్వం పాడు చేసిందని పురపాలక సంఘాలతో పాటు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ శుక్లా చెప్పారు. దీనివల్ల పంట దారా సంక్షోభం, వివిధ వస్తువుల ధరలు పెరగడం ప్రారంభమయినదన్నారు. దీనికి సంబంధించిన శాసనాలను, నిబంధనలను వారు పాటించడం ఎక్కడా బ్లాక్ మార్కెట్, లంచాలు తిన్నవారు, కల్తీ మొదలయినవి ఉన్నా యన్నారు.

సమస్య క్షుణ్ణమే అయినా పరిష్కారం లభించాల్సిన కాదన్నారు.

ఖరీఫ్ పంట కాలం తరువాత అవసరమయినచో సమగ్రమైన పథకం తయారయినదన్నారు. దేశంలో ప్రస్తుతం 2,60,000 చౌక దుకాణాలు ఉన్నాయని మరి లక్ష చౌక దుకాణాలు ఏర్పాటు చేస్తామని ప్రతి ఎంపికయిన గ్రామానికి చౌక దుకాణాలు ఏర్పాటు చేయడం లక్ష్యమని అన్నారు.

సాధారణ బీమా సిబ్బంది కొర్కెలపై చర్చలకు విజ్ఞప్తి

మద్రాసు, జూలై 15 : సాధారణబీమా ఉద్యోగుల కొర్కెలపై ఆ ఉద్యోగ సంఘాలతో అర్థవంతమయిన చర్చలు తిరిగి ప్రారంభించకపోవడం సిందని బుధవారంనాడు యిక్కడ జరిగిన సాధారణ బీమా ఉద్యోగ సంఘాల మహాసభ సాధారణ బీమా కార్పొరేషన్ యాజమాన్యాన్ని కోరింది.

జీవితబీమా సంస్థ, బ్యాంకులు, ప్రభుత్వోద్యోగుల మొదలైనవారికి చెందిన కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా ఈ మహాసభకు హాజరయినారు.

వెండెం లేని శవంకేసు : ముద్దాయి విడుదల

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

రాజమండ్రి, జూలై 15 : "మొండెంలేని శవం" కేసులో ప్రస్తుతిక్కిన భూస్వామి కొయ్యా పెద్దయ్య హత్య కేసులో ముద్దాయి పిటిషన్ పెద్దబ్బాయిపై సరాసరి ప్రాసిక్యూషన్ రుజువుపరచలేకపోయినందున ముద్దాయిని విడుదల చేస్తూ 2వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి శ్రీ వి. వి. దారా యణరావు యీ నెల 10వ తేదీన తీర్పు చెప్పారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 1976 మే 5వ తేదీన తుని తాలూకా ఆరిల్లి వెంకటనగరం గ్రామానికి చెందిన భూస్వామి శ్రీ చెల్లయ్య [70]ను పిఠాపురం తాలూకా కొడవలి గ్రామ కాపు రస్తుడు పాలిక పెద్దబ్బాయి పాత కక్షల కారణంగా తల నరికి చంపాడని, శ్రీ చెల్లయ్య పాలి కాపును 14 కత్తిపోట్లకు గురి చేశాడని ఆరోపించబడింది.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సి. ఎస్. శర్మ ప్రాసిక్యూషన్ నడిపారు. ముద్దాయి తరపున శ్రీ మామిడన్న నేషగిరి రావు వాదించారు.

దొంగ గిరిజన సర్టిఫికెట్ల బెడద: డైరక్టర్ వివరణ

నెల్లూరు, జూలై 15 : దొంగ గిరిజన సర్టిఫికెట్లతో ఇంజనీరింగ్, వైద్యం మొదలైన వృత్తి కళాశాలల్లో, ప్రభుత్వ ఉద్యోగాలలో సీటులైన గిరిజనులకు కేటాయించబడ్డ స్థానాలను కాజేస్తున్న బోగస్ గిరిజనుల బెడద భయంకర విషయంగా తయారైందని, ప్రత్యేక నిబంధనలు ఏర్పాటు చేసి పిఠాపురేతకు తమశాఖ తీవ్రంగా కృషి చేస్తున్నదని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్ శ్రీ టి. గోపాలరావు పేర్కొన్నారు.

[illegible] ఆంధ్రరాష్ట్ర ఆదివాసి జాతి సేవక సంఘం వార్షిక సర్వసభ్య సమావేశంలో శ్రీ గోపాలరావు ప్రసంగిస్తూ, తమ శాఖకు ఈ సంఘం కార్యకర్తలు తోడ్పడాలన్నారు.

సమావేశాలకు రాష్ట్ర సంఘాధ్యక్షుడు శ్రీ పాలపర్తి వీరయ్య అధ్యక్షత వహించారు.

రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ చదల జానకి రామారావు సభ్యులకు స్వాగతం చెప్పారు.

తొలిరోజు సమావేశంలో శాసన సభ్యులు శ్రీ పి. వి. శేషారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శాసన సభ్యులు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి సమావేశాన్ని ప్రారంభించారు.

రెండవరోజు సమావేశంలో శ్రీ టి. గోపాలరావు, జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. పి. ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

సర్వశ్రీ రామావతార్‌లాల్ సాయిక్, బెల్లూరు రమణయ్య, పాట్నూరి లక్ష్మీ నారాయణ, పొన్నా కోటేశ్వరరావు ప్రభృతులు సమావేశాలలో పాల్గొన్నారు.

పద్మభూషణ్ పద్మశ్రీలతో రామయ్య జాతీయ బిరుదు ప్రతిష్ఠాపన చేశారు.

మారుమూల ప్రాంతాలలోని ఆదివాసీ పిల్లలకు విద్యావకాశాలు కలిగించడానికి ఈ యేడాది రు 50 లక్షల లబ్దపు ఖర్చుతో రాష్ట్రంలోని పట్టణాలలో 10 శాతం సీట్లు పెంచడానికి నిర్ణయించామని శ్రీ గోపాలరావు వెల్లడించారు.

సమావేశాల చివరిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

చర్మ పరిశ్రమ పథకాలు : మంత్రి సూచన

హైదరాబాద్, జూలై 15: న్యూఢిల్లీలోని భారత్ చర్మ పరిశ్రమ సంస్థతో కలసి సంయుక్త పరిశ్రమల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయానికి సమగ్ర పథకాన్ని సమర్పించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ చర్మ పరిశ్రమల అభివృద్ధి సంస్థకు కేంద్ర పరిశ్రమల శాఖ ఉపమంత్రి శ్రీ పి. వెంకటరెడ్డి నిన్న సూచించారు.

ఆంధ్రప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీ జి. వెంకటస్వామితోను, భారత్ చర్మ పరిశ్రమ సంస్థ అధ్యక్షుడు శ్రీ యాధర్ తోను ఇతర అధికారులతోను జరిపిన చర్చలలో శ్రీ వెంకటరెడ్డి పై అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ పథకాన్ని సమర్పించే ముందు వివిధ పథకాలపై నిపుణుల అభిప్రాయాలు తీసుకోనాలని ఆయన సూచించారు.

ఈ సంయుక్త పథకాలను ఖరారు చేసేందుకు త్వరలో ఢిల్లీలో ఇలాంటి సమావేశం ఏర్పాటుచేయాల్సిందిగా ఆయన సూచించారు.

తెనాలి సభ విజ్ఞప్తి

ఆర్థికంగా వెనుకబడినతనం ప్రాతిపదికగా రిజర్వేషన్లు

తెనాలి, జూలై 15 : విద్యాసంస్థలలోను, ప్రభుత్వ ఉద్యోగాలలోను అగ్రవర్ణాల వారికిగాని, అల్పసంఖ్యాక వర్గాల వారికిగాని, ఆర్థికంగా వెనుకబడిన తనం ప్రాతిపదికగా తీసుకొని రిజర్వేషను సౌకర్యాలు కల్గించాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగిన తెనాలి తాలూకా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థి సంఘ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది.

కులాల నాధారంగా జరుగుతున్న రిజర్వేషనుల వలన కులాల మధ్య ఆర్థిక వ్యత్యాసములు, అంతరాలు పెరుగుతున్నదని, అగ్రకులాలనబడే వారిలో ఆర్థికంగా బలహీనులైన వారి ఎరిస్థితి నానాటికీ మరింత దిగజారి పోతున్నదని ఈ సమావేశం పేర్కొని తీర్మానించింది.

ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థి సంఘ సమావేశం లూయిస్ 29న తెనాలిలో జర్నుపుటకు సమావేశం ఏర్పాటుచేసింది. మహాసభలు నిర్వహణకై శ్రీ అప్పాబత్తుల శ్యాంబాబు అధ్యక్షుడుగాను, శ్రీ గుదిబండి కృష్ణారెడ్డి కార్యదర్శిగాను, శ్రీ త్రిపురమల్లు ధాత్రి కుమార్, శ్రీ షేక్ బాజీ, శ్రీ దేవరపల్లి నరసారెడ్డి ఉపాధ్యక్షులుగాను, శ్రీ యార్లగడ్డ బ్రహ్మ ఎరసంపోరావు, శ్రీ చందు సత్యనారాయణ సహాయ కార్యదర్శులుగా నాక ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకున్నారు.

మహాసభకు విద్యావంతులను రాజకీయ పేత్తలను ఆహ్వానించుటకు నిర్ణయించారు. రాష్ట్ర నలుమూలల నుండి ప్రతినిధులను ఆహ్వానించుటకు నిర్ణయించారు.

క్రియాశూన్యమైన ప్రభుత్వం: వెంకయ్యనాయుడు విమర్శ

[స్వకీయ విలేఖరి]

నెల్లూరు, జూలై 15 : రాష్ట్రంలో వాస్తవానికి క్రియాశూన్య ప్రభుత్వం కొనసాగుతోందని భారతీయ జనతా శాసనసభ నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు ఆరోపించారు.

ఆదివారంనాడిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో శ్రీ వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వ వ్యవహారంలో కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిపై 15 మంది మంత్రులు, అనేకమంది శాసనసభ్యులు చేసిన ఆరోపణల్నీ తీవ్రమైనవనీ తాము చేసిన ఆరోపణల గురించి మంత్రులు నిజంగా ఆందోళనపడుతున్నట్లయితే వారు వెంటనే ముందు వెనుకాడక రాజీనామా చేయాలని ఆయన కోరారు.

రాష్ట్రప్రభుత్వాన్ని డాక్టర్ చెన్నారెడ్డి స్వంత నిర్ణయ సంస్థగా మార్చుకున్నారని మంత్రులు ఒక వైపు అరోపిస్తూనే, ఆయన మంత్రివర్గంలో కొనసాగటం సమంజసం కాదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఆత్మగౌరవం అనేది ఏమయినా ఉంటే ఆయన తక్షణం రాజీనామా చేయాలని శ్రీ వెంకయ్య నాయుడు డిమాండు చేశారు.

ప్రభుత్వ పాలనా యంత్రాంగం కుంటపడిపోయిందనీ, కాంగ్రెసు [ఐ] ఆడుతున్న ఈ చెత్త నాటకాన్ని చూస్తూ ప్రజలు మధ్యవర్తి ప్రేక్షకులుగా ఉండజాలరని ఆయన పేర్కొన్నారు.

ఏ. ఐ. సి. సి. పేర్కొన్నట్లుగా ఇది కాంగ్రెసు [ఐ] అంతరగతికి వ్యవహారం కాదనీ, రాష్ట్ర ప్రజల ఇందులో ఇమిడి ఉందనీ శ్రీ నాయుడు అన్నారు.

ప్రజల సమస్యలను, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం మరచిపోయిందనీ, గ్రామీణ విద్యుద్దీకరణ కార్యక్రమాన్ని విద్యుత్ బోర్డు ఆపివేసిందనీ, సచివాలయంలో ఫైళ్ళు గుట్టలు పడుతున్నాయనీ, మార్పు కోసం ప్రతి ఒక్కటీ ఢిల్లీ వైపు దృష్టి సారిస్తున్నారని ఆయన చెప్పారు.

డాక్టర్ల ఉద్యోగాలు 1000 ఖాళీగా ఉండిపోయాయనీ, వీటిని భర్తీ చేయడానికి చర్యలు గైకొనలేదనీ, కొన్ని మౌలికమయిన శాఖల నిర్వహణకు మంత్రులే లేరని శ్రీ వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రికై వచ్చిన అవినీతి ఆరోపణల గురించి వివరణ జరిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

---

189 రోజుల తర్వాత కొత్త సంవత్సర శుభాకాంక్షలు

భద్రాచలం, జూలై 15 : నూతన సంవత్సరం వచ్చిందంటే ఉత్సాహం ఉరకలు వేస్తుంది గత సంవత్సరానికి గుడ్ బై చెప్పి ఉత్సాహంతో నూతన సంవత్సరంలో ప్రవేశించే ముందు ముఖ్య బంధువులకు, మిత్రులకు శుభాకాంక్షలు చెప్పటం పరిపాటి.

బ్రిటిష్ సాంప్రదాయాన్నుసరించి కొత్త సంవత్సరం మొదటి తేదీన లేదా మూసేసరికి టెలిఫోన్ ద్వారాను, శుభసందేశాలను తంతి తపాలా ద్వారాను తెలియపరుస్తూ ఉండటం, అందుకోవటం జరుగుతున్నదే.

కాని నూతన సంవత్సర శుభాకాంక్షలు సీమారు ఆరు నెలల తదనంతరం అంటే 189 రోజుల తరువాత అందిందంటే ఆశ్చర్యంగా ఉంటుంది.

స్థానిక సినిమాహాలు యజమాని శ్రీ ఎం. బలరామకృష్ణరాజు పేరున కాకినాడ నుంచి ఆయన మిత్రులు అందజేసిన శుభాకాంక్షలు భద్రాచలంలో ఆరు మాసాల తరువాత ఎట్టకేలకు జూలై 8న అందజేయబడ్డాయి.

నిడమర్రు- పెద నిండ్రకొలనను విద్యార్థుల ప్రతిభ

గణపవరం, జూలై 15 : పశ్చిమ గోదావరిజిల్లా నిడమర్రు ఉన్నత పాఠశాలలో రజతసంవత్సరం ప్రవేశ తరగతి పరీక్షలకు హాజరయిన 44 మంది విద్యార్థులలో 36 మంది మొదటిశ్రేణిలోను, ఏడుగురు ద్వితీయశ్రేణిలోను ఒకరు తృతీయ శ్రేణిలోను ఉత్తీర్ణులయారు. నూటికి నూరుశాతం ఫలితాలు సాధించారు. పెద నిండ్రకొలను ఉన్నత పాఠశాల నుండి 37 మంది పరీక్షకు హాజరు కాగా 29 మంది ప్రథమ శ్రేణిలోను ఏడుగురు ద్వితీయశ్రేణిలోను ఒకరు తృతీయ శ్రేణిలోను ఉత్తీర్ణులయారు. నూటికిసూటు శాతం ఫలితాలు సాధించారు.

ఖిర్గపూర్‌లో నాటికల పోటీలు

ఖిర్గపూర్, జూలై 15 : ఖిర్గపూర్‌లోని ప్రవాసాంధ్ర అర్బన్ అసోసియేషన్ వారు నవంబరు 22, 23 తేదీలలో అఖిలభారత స్థాయిలో నాటికల పోటీలు జరుపుతారు.

వివరాలకు ప్రధాన కార్యదర్శి, ఎస్. వెంకటేశ్వరరావు, బ్లాక్ ఎస్—9, యూనిట్ నెంబరు—8, న్యూసెటిల్‌మెంట్, ఖిర్గపూర్—721301. తమ చిరునామాకు వ్రాయవలెను.

పనులలోచేరడం అవసరమని ఆయన అన్నారు.

శ్రీ యోగేంద్ర మక్వానా విమర్శ

శాంతి భద్రతల గురించి పత్రికల గందరగోళం

అహ్మదాబాద్, జూలై 14 : దేశంలో శాంతి భద్రతల పరిస్థితి మెరుగైందని, అయితే పత్రికలు ఆ విషయమై గందరగోళం సృష్టిస్తున్నాయని దేశీయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ యోగేంద్ర మక్వానా ఇటీవల ఇచ్చిన వివరణ విమర్శించారు.

యు. పి. లోని బందాలో 11 మంది హరిజన మహిళలకు మూకుమ్మడిగా వివస్త్ర ఎంగాయి ఎరిగాయనే వార్త పూర్తిగా నిరాధారమని ఆయన విలేఖరులతో అన్నారు.

అదే విధంగా బొంబాయిలో ఒక మహిళను ఎత్తుకుపోతున్నారని చెరిపారని, తత్పరితంగా, ఆమె భర్త ఆత్మహత్య చేసుకున్నాడంటూ వచ్చిన వార్త కూడా నిరాధారమైనదని ఆయన అన్నారు.

అసత్య వార్తలు పత్రికలలో ప్రచురితమవడం వల్ల ప్రజలలో కలవరపాటు కలుగుతుందని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు, ప్రభుత్వ అధికారులు, పోలీసులు, పత్రికా విలేఖరులు కలిసి వెంటనే పరిశీలించి నిజనిజాలు తెలుసుకోవాలని ఆయన సూచించారు.

నిర్బంధ సైరిలైజేషన్ : కమలేష్ సింగ్ సూచన

న్యూఢిల్లీ, జూలై 15 : ఎనాబా విధానంగా పెరిగిపోవడాన్ని అదుపు చేసేందుకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్బంధం చేయాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ కమలేష్ సింగ్ మొన్న సూచించారు.

జాతీ విషయాలలో మరిం నిర్బంధ పద్ధతిని అనుసరిస్తున్నాం. ఎంటిపిల్లలు తప్పని సరిగా టీకాలు వేయిస్తున్నాం. అలాగే పిడికాలకు వెళ్లేవారికి కల్గిన నిరోధిక బిల్లు పెట్టి చేయిస్తున్నాం. కుటుంబ నియంత్రణ నిర్బంధ శస్త్ర చికిత్సకు ఏటిని ఏమిటి ? " అని ఆయన ప్రశ్నించారు.

న్యూఢిల్లీ మెడికోస్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కమలేష్ సింగ్ ఈ సూచన చేశారు.

శ్రీ కమలేష్ సింగ్ రాజ్యసభ సభ్యుడు. ఇప్పటివరకూ ఎక్కువ సంఖ్యలో పిల్లలకు వారికి తప్పనిసరిగా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించడానికి వీలుగాను తాము ఒక బిల్లు [ప్రైవేట్ మెంబర్ బిల్లు] తీసుకురావలసిందని ఆయన తెలిపారు. ముగ్గురుకంటే ఎక్కువమంది పిల్లలున్న భార్యాభర్తలకు వోటు హక్కు రద్దు చేయడానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తుందని కూడా ఆయన అన్నారు.

శ్రీ సంజయ్ గాంధీ రంగంలోకి రాక ముందు కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని గట్టిగా అమలుచేయకపోవడం ఎవరూ తలిచి శ్రీ కమలేష్ సింగ్ చెప్పారు. అది నిర్బంధ కార్యక్రమమే అయినా, అత్యవసర పరిస్థితి కాలంలో అది అమలు జరిగిన తీరు గురించి పత్రికా వార్తలు చాలావరకు అతిశయోక్తి అనీ, అయితే కొన్ని పొరపాట్లు జరిగాయన డంలో సందేహంలేదనీ తెల్పుతూ, 'నాటిని చూసి మళ్లీ అటువంటి పొరపాటు చేస్తున్నారా' అని కూడా ఆయన అన్నారు.

కౌంగ్రెసు (ఐ) నాయకుని ఆశాభావం

అస్సాం సమస్యకు ప్రధానితో 'ఆసు' చర్చలద్వారా పరిష్కారం

గౌహతి, జూలై 15 : ప్రధానితో అఖిల అస్సాం విద్యార్థి సంఘం ["ఆసు"] చర్చలు తిరిగి ప్రారంభించడంద్వారా వివిధ సమస్యలు పరిష్కారం కనుగొనబడుతుందని ఆశిస్తున్నామని అఖిలభారత కాంగ్రెస్ [ఐ] ప్రధాన కార్యదర్శి శ్రీ ఛాన్సు సుందర్ మహాపాత్ర మొన్న పేర్కొన్నారు.

ఇక్కడ యువజన కాంగ్రెస్ [ఐ] కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రధాని గాంధీతో సంభాషణలకు అసు నాయకులు ఇష్టపడి పిలవగా వస్తారని ఆయన అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పట్ల విశ్వాసం పుంజుకోవలసిందని, భారతీయ జనతా పరిరక్షణకు ఆలోచిస్తున్నారు. వ్యక్తి అయి ఒక్కటేనని ఆయన అన్నారు.

సంజయ్ గాంధీ జ్ఞాపకార్థమైన, [illegible] ఆయన ఉన్నారని శ్రీ మహాపాత్ర పేర్కొన్నారు.

డీలర్‌ల వద్ద చక్కెర నిల్వల గరిష్ఠ పరిమితి: 250 క్వింటాళ్ళకు తగ్గింపు

న్యూఢిల్లీ, జూలై 15 : ఒక లక్షకు అంతకు మించిన జనాభాగల నగరాలూ, పట్టణాలలోని, గుర్తించబడిన డీలర్లు దగ్గర అట్టే ఉంచుకొనడానికి పంచదార నిల్వల గరిష్ఠ పరిమితిని. 500 క్వింటాల్స్ నుంచి 250 క్వింటాల్స్‌కు తగ్గించడం జరిగింది. ఈ తగ్గింపు వెంటనే అమల్లోకి వస్తుంది అని, అధికారయుతంగా వెలువరించబడిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

చక్కెర, ఖండసారి లభ్యం అయ్యే పరిస్థితి మెరుగు పరచటకూ, ధరల స్థాయిని అదుపు చేయటకు, కేంద్రం తీసుకున్న అనేక చర్యల్లో యిది ఒకటి అని పై ప్రకటన తెల్పుతున్నది.

పశ్చిమ బెంగాల్ వెలుపల నుంచి చక్కెరను దిగుమతి చేసుకొనే కంపెనీలు, రిఫైనర్లు, దిగుమతిదారుల విషయంలో, వారివద్ద అట్టే పెట్టుకోబడిన నిల్వల పరిమితి 3500 క్వింటాల్స్‌గానే కొనసాగుతుంది.

లోగడ డీలర్లు దగ్గర అట్టే ఉంచుకొనే చక్కెర, ఖండసారి నిల్వల పరిమితి, 15 లక్షల జనాభా అంతకు మించి ఉన్న నగరాల్లో 500 క్వింటాల్‌గానూ, 5 లక్షలు అంతకు మించి 15 లక్షలలోపు జనాభా ఉండే నగరాలూ, పట్టణాలలో 400 క్వింటాళ్లు, ఒక లక్ష, అంతకు మించి అయితే 5 లక్షల లోపు జనాభా ఉండే నగరాలలో 250 క్వింటాళ్లుగాను వుండేది. ఒక లక్షకు తక్కువగా జనాభా ఉండే పట్టణాలలో యీ పరిమితి 100 క్వింటాల్స్‌గా మార్పు లేకుండా ఉంటుంది. ఈ ఖండసారి విషయంలో, ఏ సమయంలోనయినా డీలర్ల దగ్గర ఉంచుకొనదగిన నిల్వ పరిమితి 500 క్వింటాల్స్ నుంచి 250 క్వింటాళ్లకు తగ్గించబడింది.

గుర్తించబడిన డీలర్లు చక్కెర స్టాక్‌లు అందుకొన్న 10 రోజులలోగా విక్రయించి వేయాలనేటట్టి ఇంకా అమలులోనే ఉంటుంది. ఈ విధమైన ఆంక్ష ఖండసారి డీలర్లకు కూడా విస్తరింప చేయబడింది. అదేగాక ఖండసారి ఉత్పత్తిదారుల్లో తమ ప్రస్తుత స్టాక్‌లను ప్రకటించాలనీ, ఆ స్టాక్‌లను, సెప్టెంబరు ఆఖరి వరకూ ఉత్పత్తి చేసే స్టాకులుగా అట్టిపెట్టరు 31 లోగా అమ్మి వేయాలనీ, మొత్తం స్టాకులో నెలకు 20 శాతంకి తక్కువ కాకుండా విక్రయించబడాలనీ కూడా ఆదేశించబడింది.

జూలై 21 దేశవ్యాప్తంగా బాగ్‌పట్ దినంగా పాటింపు

—లోకదళ్ నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 15 : దేశ వ్యాప్తంగా జూలై 21వ తేదీని "బాగ్‌పట్" దినంగా లోకదళ్ పాటించనున్నది.

బాగ్‌పట్ సత్యాగ్రహం వర్షాన్ని ఇక్కడ జూలై 26, 27 తేదీలలో జరుగనున్న ఉన్న పార్టీ జాతీయసమావేశాలు వాయిదా వేయబడినదని పార్టీ కార్యదర్శి శ్రీ సత్యపాల్ మాలిక్ ఎం. పి ఒక ప్రకటనలో నిన్నటిరోజు తెలియజేశారు.

ప్రస్తుత సత్యాగ్రహోద్యమ ప్రభావం చేయాలనీ, బుధవారం నుంచీ మరో లయకు బిల్లా ప్రధాన స్థానాలలో-మీరాట్ నూజఫ్‌ఫర్‌నగర్, ముజఫర్‌నగర్, అలీఘర్, బులాంద్‌షహర్—లలో సత్యాగ్రహం ప్రారంభించాలని సంకల్పించారు.

బాగ్‌పట్‌లో నిన్న శ్రీ జగపాల్‌సింగ్ ఎం. పి. నాయకత్వంలో, 600 మంది పార్టీ వాలంటీర్లు సత్యాగ్రహం చేసి అరెస్టు అయినారు. వారిలో త్యాగ మహోన్నత వాలంటీర్లు 50 మంది అన్నారు.

నిన్నటి వరకు బాగ్‌పట్‌లో 4వేల మంది లోగా పార్టీ వాలంటీర్లు అరెస్టు అయినారని శ్రీ మాలిక్ ప్రకటించారు. సత్యాగ్రహం ప్రారంభం లయి ఖ్యాలటికి 7వ రోజు.

కర్నాటక హైకోరు మాజీ ప్రధాన న్యాయమూర్తి నారాయణ్ పయ్ మృత

క్రీడారంగం:

రెండవ ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్‌కు మంచిస్కోరు

మాంచెస్టర్, జూలై 15 : వోర్సెస్టర్‌షైర్‌లో ఇంగ్లండ్, వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్ట్‌లో నాల్గవరోజుగా నిన్న ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 201 పరుగులు తీసింది. ఇంగ్లండ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 150 పరుగులు తీసింది. వెస్టిండీస్‌కి మొదటి ఇన్నింగ్స్‌లో 260 పరుగులు అభించాయి. ఇంగ్లండ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో దెబ్బతిన్నా రెండవ ఇన్నింగ్స్‌లో పుంజుకొన్నది. ఆ జట్టులోని జెఫ్‌బాయ్‌కాట్ 81 పరుగులు తీసి అవుట్ కాకుండా వున్నాడు గ్రాహమ్ గూచ్, బ్రియాన్‌రోజ్, వేస్‌లార్కిన్స్ కూడా బాగా బ్యాట్ చేశారు.

ఎ.సి. బాస్కెట్‌బాల్ సంఘం

గుంటూరు, జూలై 15 : ఎ. సి. బాస్కెట్‌బాల్ సంఘానికి ఈ క్రిందివారు కొత్త కార్యనిర్వాహకులుగా ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు— శ్రీ సి. వి. ఎస్. ఖాన్, ఉపాధ్యక్షులు—శ్రీ ఆర్. విశ్వేశ్వరరావు, శ్రీ వి. హనుమంతరావు, శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి, గౌరవ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి—శ్రీ టి. రాఘవయ్య, సంయుక్త కార్యదర్శులు—శ్రీ సి. వి. కె. రావు, శ్రీ సి. వి. పాలరావు, శ్రీ పి. రామమూర్తి

చదరంగంలో ఉచిత శిక్షణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, జూలై 15 : చదరంగంలో ఉచిత శిక్షణ నిచ్చేందుకై కాథ్రన్ జెన్‌క్లబ్ నెలకొల్పబడింది. క్లబ్‌కు గౌరవాధ్యక్షులుగా శ్రీ ఆర్. వి. వి. జూపాల్, అధ్యక్షునిగా శ్రీ జి. వి. ఎస్. ఎస్. సంజీవరావు కార్యదర్శిగా శ్రీ ఎస్. ప్రసాద్, ఉపాధ్యక్షునిగా శ్రీ కె. రుద్రప్రసాద్, శ్రీ ఎస్. వెంకటరత్నం, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఏ. జి. ఎస్. రాజు, కోశాధికారిగా శ్రీ జి. సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. ఈ క్లబ్ లక్ష్మీపురంలోని యంగ్‌మెన్స్ క్లబ్ కార్యాలయంలోనే ఏర్పాటు చెయ్యబడింది. రాత్రి ఏడుగంటలనుంచి ఎనిమిదిగంటల వరకు చదరంగంలో శిక్షణ ఇవ్వబడుతుంది.

—:o:—

గుంటూరు [తూర్పు] లయన్స్ క్లబ్ దత్తత చేసుకొన్న స్థానిక యు. ఎల్. పి. ఎ. ప్రాథమిక పాఠశాలను లయన్స్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు ఇటీవల సందర్శించి ప్రతిభావంతులైన పిల్లలకు బహుమతులు అందజేశారు.

అస్సాంలో కాంగ్రెసు (ఐ) ప్రభుత్వం ఏర్పాటుకోసం ప్రధానికి విజ్ఞప్తి

గౌహతి, జూలై 15 : అస్సాంలో పరిస్థితి రాజురాను అధ్యాపకుపుతున్న దృష్ట్యా కాంగ్రెసు [ఐ] మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతించవలసిందిగా అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు [ఐ] కమిటీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కోరింది.

రాష్ట్ర పి. సి. సి. కార్యవర్గం గత రెండు రోజులపాటు ఇక్కడ సమావేశం ఎలిసి రాష్ట్ర పరిస్థితిని సమీక్షించింది. పి. సి. సి. [ఐ] అధ్యక్షుడు శ్రీ లలిత్ కుమార్ దోలే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా కమిటీల అధ్యక్షులు కూడా హాజరైనారు.

ఈ సమావేశం పలుము తీర్మానాలు ఆమోదించింది.

అస్సాం ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు ఆందోళనోద్యమాన్ని ఒకపరుపుచ్చారని, అక్కడ భాష, పేత ఆల్ సంఖ్యాక వర్గాల ప్రజలకు ఈ అధికారులు రక్షణ ఇవ్వడంలేదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ అమియ కుమార్ సేన్ నిన్న కలకత్తాలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఆందోళనకారులు అనేక శిబిరాలలో పోరాట శిక్షణ పొందుతూ బాణాలు పదునుకూర్చుకుంటున్నారని, లక్ష్మీపూర్ ప్రాంతంలో విషపూరిత బాణాల ప్రయోగంవల్ల అనేకమంది ప్రజలు మరణించారని ఆయన తెలిపారు.

మహిళా సమస్యానికి స్వామీజీ వైముఖ్యం: బ్రిటన్‌లో సంచలనం

లండన్, జూలై 15 : తమ సమక్షంలో మహిళలుండరాదని స్వామినారాయణ్ హిందూ మిషన్ అధ్యాత్మికనాయకులు శ్రీ ప్రముఖ్‌స్వామి ఎయమం పెట్టుకున్నందువల్ల బ్రిటన్‌లో సన్నకారు సంచలనం కల్గింది. ఆయన ప్రస్తుతం బ్రిటన్‌లో పర్యటన చేస్తున్నారు.

నిన్న మధ్యాహ్నం ఆయన కాంటర్‌బరి ఆర్చి బిషప్‌ను కలువవలసి ఉన్నప్పుడు ఆర్చి బిషప్ ఈ నియమాన్ని మన్నించి అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేశారు. మహిళా కార్యదర్శులు, తదితర మహిళా అధికారులను స్వామి సందర్శన సమయంలో ఆ పరిసరాలలో లేకుండా ఏర్పాట్లు జరిగాయి.

అయితే స్వామివారి ఈ నియమం పట్ల మహిళా విలేకరులు మాత్రం తల్కిందులైనారు.

మేము పాత్రికేయులం. మహిళం కాదు. మమ్ము అలాగే పరిగణించాలి అన్నదొకవైపు. ఈనాడు ఈ యుగంలో ఇది హాస్యాస్పదం అన్నదొకవైపు.

స్వామి నారాయన్ ద్విశతాబ్ద్యుత్సవాల సందర్భంగా శ్రీ ప్రముఖ్‌స్వామి ప్రపంచ పర్యటన చేస్తున్నారు.

జూలై 20వ లండనులో ఆయన స్వామి నారాయన్ ఆలయానికి శంకుస్థాపన చేస్తారు. స్వామీజీకి భారతదేశంలోను, ప్రపంచంలోను 3.5 కోట్ల మంది అనుచరులున్నట్లు చెప్పబడుతోంది.

ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థ అధ్యక్షులుగా శ్రీ టి. జి. వసంత గుప్త గురువారంనాడు పదవీ బాధ్యతలను స్వీకరించారు.

శ్రీ గుప్త 1932 ఫిబ్రవరి 29 వ తేదీన జన్మించారు. రాయలసీమ పేపర్‌మిల్స్ మేనేజింగ్ డైరెక్టరుగా ఉన్నారు. 59 లో సింగపూర్‌లో లఘు పరిశ్రమలకు సంబంధించి జరిగిన ఇ. సి. ఏ. ఎస్. ఇ. సమావేశానికి అంతర్జాతీయ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండియన్ నేషనల్ కమిటీకి ప్రాతినిధ్యం వహించారు. 1965, 69, 72, 79, సంవత్సరాలలో ఫిగువాటలు అభివృద్ధి చేయడానికి జరిగిన పర్యటనలలో శ్రీ గుప్త పాల్గొన్నారు.

కంపూచియాపై భారత్ నిర్ణయం: 'ఆసియన్' సభ్యదేశాల విచారం

బాంకాక్, జూలై 15 : కంపూచియా మంత్రులు కంపూచియా విషయంలో భారత్ చర్యను గురించి చర్చించారని, భారత్‌చే ఒక విలంబ దేశంపై దయ్యాన్ని దురాక్రమణను మన్నించేదిగా ఉన్నదని వారు అభిప్రాయపడ్డారని, ఆసియన్ వర్గాల వారు తెలిపారు. భారత్ యన్నాంఆక్రమణధోరణి తెలకొల్పిన ప్రభుత్వాన్ని గుర్తించడం ఆసియన్ సభ్య దేశాలతో భారత్‌కుల సన్నిహిత సంబంధాలు, నిర్ణయం అలస్యం చేయవలసిందిగా సభ దేశాలు చేసిన విజ్ఞప్తి దృష్ట్యా ఈ దేశాలకు శాంతం కలిగించింది.

ఈ చర్య తీసుకున్నందువల్ల భారత శేషం ప్రాంతంలో మధ్యవర్తిత్వ ప్రాధాన్యత సమర్థవంతంగా నిర్వహించలేకపోయిందని ఆసియ దవుత్యోగి ఒకరన్నారు.

ఆసియన్ విదేశాంగ మంత్రుల వైఖరిని భారతీయ ప్రతినిధి వర్గాల వారు ధృవీకరించనటలేదు, దానిపై వ్యాఖ్యానించనూలేదు.

ముఖ్య విలంబ శేషంగా భారత్‌కుగల ప్రతిష్ఠను ఆ నిర్ణయం పాని కలిగిస్తున్నదని యిది వరలో అమెరికా పేర్కొని ఉన్నది. విదుత్నాం, సోవియట్ వర్గాల వారు భారత ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షించారు.

—oo—

వరంగల్‌లో 9 మంది మృతి

చండీఘర్, జూలై 15 : పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, చండీఘర్‌లలో భారీ వర్షాల వల్ల, వరదల వల్ల ముగ్గురు పిల్లలు సహా 9 మంది మరణించారని ఇక్కడకు వార్తలు అందాయి.

చండీఘర్ శివార్లలో ఇల్లు కూలి ముగ్గురు పిల్లలు మరణించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో మెరుపువరదల్లో ఎల్లుగురు కొట్టుకొనిపోయారు.

కర్నాటక కాంగ్రెస్ (ఐ) లో అసమ్మతివర్గం లేదు: గుండూరావు ప్రకటన

బెంగుళూరు, జూలై 15 : కర్నాటక కాంగ్రెస్ [ఐ] లో అసమ్మతి వర్గీయులు లేరని, ముఖ్యమంత్రి శ్రీ ఆర్. గుండూరావు నిన్న కర్నాటక శాసన మండలిలో ఉద్ఘాటించారు.

పరిపక్వమయిన కాంగ్రెస్ [ఐ]లో 'అసమ్మతి కార్యకలాపాల'ను గురించి పత్రికలలో వచ్చిన వార్తలను పేర్కొంటూ, శ్రీ గుండూరావుపై అవినీతి, అక్రమపక్షపాతాలకు సంబంధించిన ఘరవయిరెండు ఆరోపణలుచేస్తూ భారతీయ జనతాపార్టీ పక్షం నాయకుడు శ్రీ ఎ. కె. సుబ్బయ్య ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఆయన, పైవిధంగా అన్నారు.

అవినీతి, అక్రమ పక్ష పాతానికి సంబంధించి నిర్దిష్టమయిన ఆరోపణలుచేస్తే జవాబివ్వడానికి సిద్ధంగా వున్నానని శ్రీ గుండూరావు చెప్పారు.

వాయిదా తీర్మానానికి సభాధ్యక్షురాలు శ్రీమతి బసవరాజేశ్వరి అనుమతి నిరాకరించారు.

—:o:—

సినిమాల దొంగరవాణా సమస్య: సరే పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 15 : విదేశాలకు భారతీయ చలన చిత్రాల దొంగ రవాణా సమస్యను వాణిజ్య పరమయిన పరిష్కారాన్ని కనుగొనవలసి ఉన్నదని కేంద్ర రేడియో సమాచార శాఖమంత్రి శ్రీ వసంతసాఠే నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈక్షణ కార్యావరణ బృందాన్ని ఇందుకోసం ఏర్పాటు చేసినట్లు, అయన శ్రీ భీష్మ్‌షాహ్, డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి, శ్రీ భగవత్‌జా ఆజాద్‌లకు తెలిపారు.

—:o:—

అనుపత్రిలో అగ్ని ప్రమాదం: 21 మంది మృతి

మిస్సిసాగా, అంటారియో, జూలై 15 : ఇక్కడ ఒక ఎయిర్‌పోర్ట్ అనుపత్రిలో నిన్న రాత్రిదారుణముయిన అగ్ని ప్రమాదం సంభవించిన వీనం 21 మంది మరణించారు. 35 మంది గాయపడ్డారు.

అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు చాలా మంది లోగులు వారివారి గదుల్లో చిక్కుకుపడిపోయారు.

గ్వాటెమాలాలో 19 మంది మృతి

గ్వాటెమాలా, జూలై 15 : గ్వాటెమాలాలో జరుగుతున్న దవుర్జన్య కాండలో నిన్న ఒక పోలీసు ప్రధానాధికారి, అతడి ముగ్గురు అంగరక్షకులు సహా 13 మంది మరణించారు.



పనామాలో వ్యోమనౌక రాడార్‌ను ఉపయోగించి, మేఘాచ్ఛాదితమైన శుక్రగ్రహం చిత్రపటం తయారు చేసింది. అక్కడ బ్రహ్మాండమైన అగ్నిపర్వతాలు, ఉపరితలంవాడి పెద్ద పెద్ద బీటలు, విస్తృతమైన లావుగు భూఖండాలు, ఎవరెస్ట్‌కంటే ఉన్నతమైన ఒక పర్వతం ఉన్నట్లు తీసివల్ల చేశంది. ఫ్లారిడాలోని కనవెరల్ అగ్రం నుంచి అమెరికా ప్రయోగించిన పయనీర్ వ్యోమనౌక 1978 డిసెంబరులో శుక్రగ్రహం కక్ష్యలో ప్రవేశించింది.

కాంగ్రెసు (ఐ) జాతీయ కార్యవర్గం

తమిళనాడు కాంగ్రెస్ వాదుల ఐక్యతకు వెంకటాచలం పిలుపు

మద్రాసు, జూలై 15 : తమిళనాడులోని అన్ని రకాల కాంగ్రెసు వాదులు కాంగ్రెసు [ఐ] జండా క్రింద ఏకం కావాలని కేంద్ర అర్థిక మంత్రి శ్రీ వెంకటరామన్ నేడు పిలుపునిచ్చారు.

నగరంలో కామరాజు జన్మదినోత్సవాలలో పాల్గొనేందుకు శ్రీ వెంకటరామన్ నేడు ఢిల్లీనుండి వచ్చారు.

ఈ ఉత్సవ సందర్భంలో తన సందేశమిదే అని శ్రీ వెంకటరామన్ విలేకర్లతో అన్నారు. తమిళనాడులో కాంగ్రెసు ఎందుకు బలహీనమయిందో ప్రశ్నించగా శ్రీ వెంకటరామన్, ఇతర రాష్ట్రాలలోలాగానే ఈ రాష్ట్రంలో కాంగ్రెసు చెక్కుచెదరకపోవడం ప్రధాన కారణంఅన్నారు.

తమిళనాడులో కాంగ్రెసు వాదులంతా విడిపోవడానికి అసలు కారణం ఏదైనా ఉన్నదా అని ప్రశ్నించగా శ్రీ వెంకటరామన్, ప్రజలు పరస్పరంలో తగవులు పడడం తప్పు, దేనికి మంచిదని వారు గుర్తిస్తారనుకున్నారు.

రాష్ట్రంలో పార్టీ వాదులు ఎప్పుడూ ఉండరని అనగా—బాలయిన సంచిలో పిల్లివాదులు సంచిలో ప్రజల తూకం వెయ్యాలని శ్రీ వెంకటరామన్ అన్నారు.

ఇందన సంక్షోభం పరిష్కారానికి చర్యలు

న్యూఢిల్లీ, జూలై 15 : ఇందన సంక్షోభాన్ని అధిగమించడానికి ప్రభుత్వం స్వల్పకాలికంగాను, దీర్ఘకాలికంగాను ఇచ్చితమైన, నిర్దిష్టమయిన చర్యలన్నీ తీసుకుంటున్నదని, ఇందన శాఖ సహాయ మంత్రి శ్రీ విక్రం మహాజన్ లోక్‌సభలో హామీ యిచ్చారు.

ఇందన శాఖ పద్దులపై చర్చలో జోక్యం చేసుకుంటూ, స్వల్పకాలిక చర్యగా పద్దెనిమిది వేల మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని, అయితే పంచవర్ష ప్రణాళికలో ఉత్పత్తికి ఇది కెట్టింపు అని ఆయన వివరించారు. దీర్ఘకాలిక చర్య క్రింద, భవిష్యత్తులో అణ సరం కాగలదానికన్నా పది శాతం ఎక్కువ విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ప్రభుత్వం సంకల్పించిందని ఆయన అన్నారు.

జన్మకారకుడే కామాంధుడైతే

నాసిక్, జూలై 15 : నాటికి నైతిక విలువలు దిగజారి పోతున్నాయి అనడానికి ఉదాహరణగా ఇక్కడ ఈనెల 4 వ తేదీన జరిగిన ఈ సంఘటనను చెప్పుకోవచ్చు.

వావీవరసలు మరచిపోయి కామాంధతలో ఒకతండ్రి తనకన్న కూతురినే చెరచాడు. పోలీసుల కథనం ప్రకారం ఆ వ్యక్తి, చిత్తుగా తాగి ఆ మైకంలో తన పదహారు సంవత్సరాల కూతురిని, ఆ అమ్మాయిని ఎంత ప్రతిఘటించినా లక్ష్యపెట్టకుండా, ఆ అమ్మాయిని బండ బిగించి తాడుతో కట్టి పాశవికంగా అత్యాచారం చేశాడు.

ఆ అమ్మాయి—చాలగట్టిగా పిచ్చిపోలు తన పొట్ట నింపుకుంటూ తండ్రి పెట్టే నింపుతూ ఉండేది. ఆ మర్నాడు ఆ అమ్మాయి ఎటు పనిపోనే ఇంటికివెళ్లి జరిగినదంతా చెప్పింది. వాళ్ళు పోలీసు రిపోర్టు ఇచ్చారు.

పోలీసులు కేసు నమోదు చేసుకుని ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. [హా. స.]

రోజూ 3 ఆటలు
విజయవాడ - మేనకా A.C.లో
అన్ని ఆటలు హౌస్‌ఫుల్‌తోనడుస్తున్న
పూర్తి యాక్షన్ చిత్రం
కొప్పి స్టీవెన్స్ నటించిన
SCORCHY
లేడీ జేమ్స్ బాండ్
[స్కాచ్ అండ్ కంట్రీ]

పూరి జగన్నాథుని రథయాత్ర

పూరి, [ఒరిస్సా] జూలై 15 : పూరి జగన్నాథస్వామి రథయాత్రనుఅయిదు లక్షల మంది యాత్రికులు నిన్న ఇక్కడి తిలకించారు.

ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకపోయినప్పటికీ బలభద్రస్వామి, జగన్నాథస్వామి, సుభద్రల రథాలను నిన్న గమ్యస్థానానికి చేర్చలేకపోయారు. భద్రతా చర్యగా ఏకాదశి నమయానికి రథయాత్రను ఆపివేశారు.

దేవత ఫిలింస్
మాయదారి కృష్ణుడు
ఉత్తమకుటుంబ
ఆస్తి పంచుకుంటే పేచీ
ఉత్తి బంధుత్వం పేచీ
ఈ నిజాలిలిచిన
ఇద్దరి స్త్రీల
పవిత్రగాథ!!
జూలై 18 విడుదల
లక్ష్మీ థియేటర్

రాజకన్న సింహాసనాలు ఎప్పుడూ పెద్దవనట
అమ్మ చెప్పింది సింహాసనాలకన్నా పెద్దవాడు
దేవుడొక్కడేనట!...
నాస్తిక వాదాలే
మానవులకి
శాపాలు!
సరిపాసలే
భగవంతుని
రూపాలు!!
"కరుణామయుడు
విజయచందర్
సమర్పించు
రాజాధిరాజు
దర్శకత్వం బాపు
తారకరామ

పి.వి.ఎమ్. ప్రతిష్ఠాన్
పున్నమినాగు
దర్శకత్వం రాజశేఖర్
మాటలు: చక్రపాణి
పాటలు: వేటూరి
AVM PRODUCTIONS
విజయాలీలలో

రేపే
విడుదల!
ఈబిరుదు కేంద్రములలో ఉదయంఆటతోప్రారంభం!

విజయవాడ	–	శాంతి
విజయవాడ	–	శేషమహల్ (ఏ.సి)
గుంటూరు	–	రాధాకృష్ణా టాకీస్
గుంటూరు	–	అలంకార్ థియేటర్
నెల్లూరు	–	వినాయక సినిమా
నెల్లూరు	–	అనిత థియేటర్
విశాఖపట్నం	–	సరస్వతి పిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం	–	శ్రీకన్య [ఎయిర్‌కూల్డ్]
రాజమండ్రి	–	ఊర్వశి (ఏ.సి)
కాకినాడ	–	దేవి [70ఎం.ఎం. ఏ.సి]
తెనాలి	–	రామకృష్ణ టాకీస్
ఏలూరు	–	వెంకట్రామా టాకీస్
ఏలూరు	–	అంబికా డీలక్స్ థియేటర్
		(పథాన్నం 11 గం. ఆటలు మాత్రమే)
భీమవరం	–	నటరాజ్ థియేటర్
మచిలీపట్నం	–	మినర్వా టాకీస్
మచిలీపట్నం	–	రాధిక
ఒంగోలు	–	శ్రీరామ్ థియేటర్
ఒంగోలు	–	తులసీరామ్ ప్యారడైజ్
చిలకలూరిపేట	–	థియేటర్ విజయభాస్కర్
అనకాపల్లి	–	సత్యనారాయణ టాకీస్
చీరాల	–	భవాని థియేటర్
హైదరాబాద్	–	బసంత్ [ఏ.సి]
హైదరాబాద్	–	విక్రాంతి [illegible]
సికింద్రాబాద్	–	అలంకార్
వరంగల్	–	గిరిజా ఫిక్చర్ ప్యాలెస్
మిర్యాలగూడ	–	శ్రీనివాస

రవికళామందిర్ వారి
సిరిమల్లి నవ్వింది
కృష్ణ
నిర్మాతలు
ఉమ్మడి భిక్షర్
ఎమ్. ఎస్. ప్రసాద్
దర్శకత్వం: విజయనిర్మల